# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

**బుధవారం, మార్చి 23, 2011**

**13 వ శా. స. VII సమావేశం, వాల్యూం -- IV నంబరు -- 6**

**శక సంవత్సరం – 1933, చైత్రం –2**

## WEDNESDAY, THE 23rd MARCH, 2011

**13 L.A. VII SESSION, VOL—IV No. - 6**

**2 - Chaitra, 1933 - S.E.**

#

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – **500 004.**

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీమతి వి.గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణ రావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీ జి. వెంకటకృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ కె. వెంకటేశ్వర రావు<br>శ్రీ హెచ్. ఎ. షఫీ<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రామ నరసింహం |

------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసన సభ )**

**(7వ సమావేశం : ఇరవై నాల్గవ రోజు)**

**బుధవారం, మార్చి 23, 2011**

**సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )**

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి
2. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు (అనుబంధం-1)
4. సంతాప ప్రతిపాదనలు
5. 2010–2011 సం.పు అనుబంధ అంచనాల సమర్పణ
6. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
7. సభా కార్యక్రమం
వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)
8. సభా కార్యక్రమం
ఐ.టి. మరియు సెజ్‌లకు భూకేటాయింపుల గురించి చర్చ

---------

ఉ.9.00

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## బుధవారం, మార్చి 23, 2011

***

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

***

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

(సభ ప్రారంభమైన వెంటనే అధికార పక్షానికి చెందిన కొందరు సభ్యులు తమ, తమ స్థానాల వద్ద నుండి ముందుకు వచ్చి జై తెలంగాణా.. జై జై తెలంగాణా.. తెలంగాణా బిల్లును ప్రవేశపెట్టాలి, తెలంగాణా రాష్ట్రాన్ని ఇవ్వాలి, we want Telangana అంటూ నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

MR. DEPUTY SPEAKER: Please go back to your seats... Yes..

(ఈ సందర్భంలో ఏఐఎంఐఎం పార్టీకి చెందిన సభ్యులు తమ, తమ స్థానాల వద్ద నిలబడి తామిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌పై చర్చించాలని గౌరవ ఉప సభాపతిని కోరసాగారు.)

MR.DEPUTY SPEAKER: Please sit down. I am in receipt of Adjournment Motions:

1. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi garu and others regarding the alleged acute scarcity of drinking water in the Old City of Hyderabad is disallowed.

2. Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding the need to appoint a House Committee to enquire into the allotment of lands is disallowed.

3. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the need for regularization of contract employees in the Medical and Health Department is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy garu regarding the need to appoint JLC to enquire into the alleged irregularities in the allotment of Government lands is also disallowed.

(Hon'ble Members belonging to TDP are on their feet holding placards and raising slogans like "we want JLC")

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! یہ photos دیکھئے! اس میں پورا پانی بھرا ہوا ہے۔ صاحب! میں یہ تصاویر آپ کو بھیج رہا ہوں، آپ خود دیکھئے وہاں کا کیا حال ہے۔ صاحب! اس سلسلہ میں وزیر بلدیہ کی جانب سے شہر حیدرآباد کے MLAs کی ایک میٹنگ ہونا بہت ضروری ہے۔

جناب ڈپٹی اسپیکر (Mr. Deputy Speaker): حکومت کی طرف سے ہم اس سلسلہ میں ایک میٹنگ ضرور منعقد کروائیں گے۔

MR.DEPUTY SPEAKER: On behalf of Minister for Municipal Administration, you can call for a Meeting of all Members from Hyderabad area about drinking water problem.

SRI. D. SRIDHAR BABU ( Minister for Legislative Affairs): Yes Sir. Definitely, I will request our Minister to convene a Meeting. Municipal Administration Minister is on the way. I will request him to convene a Meeting with City MLAs to discuss on the issue of Drinking Water.

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు తమ, తమ స్థానాల వద్ద నిలబడి "భూసేకరణ, కేటాయింపులు, బదలాయింపులపై సమగ్ర విచారణకు ప్రభుత్వం జెఎలెసి ని వేయాలి" అని వ్రాసివున్న పేపర్ ప్లకార్డులు ప్రదర్శిస్తూ, జెఎలెసి వేయాలి.. జెఎలెసి వేయాలి అంటూ పదేపదే నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

శ్రీమతి జె. గీతా రెడ్డి (భారీ పరిశ్రమల శాఖ మంత్రి)ః అధ్యక్షా, చర్చ జరపమని వారిని మీ ద్వారా మేం కోరుతున్నాం. ఈ విషయంపై చర్చ జరిగితేనే రాష్ట్రంలోని ప్రజలందరికీ విషయాలు తెలిసి వస్తాయి. ప్రభుత్వ బాధ్యత కూడా సార్. హౌస్ కమిటీ అవన్నీ తరువాత ఆలోచించవచ్చు గాని, ముందు చర్చ జరగాలి. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత, చర్చ జరిగిన తరువాత మేము ఆలోచిస్తాము.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు (నగరి) ః సార్, ఒక్క నిమిషం. (తమ స్థానం వద్ద నిలబడి మైకివ్వాల్సిందిగా కోరసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః నిన్న మినిస్టర్ గారు మీరు లేవనెత్తిన అంశంపైన స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా వుండి...

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః సార్, ఒక్క నిమిషం మైకివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఏ అంశంపైన ముద్దుకృష్ణమ నాయుడు గారూ?

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః ఇదే అంశంపైన సార్..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఇదే అంటే దేనిపైన? Regarding what Muddu Krishnama Naidu Garu?

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం)ః ఏముంది సార్. స్టేట్‌మెంట్ గురించే..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఉండండి. ఒక్క నిమిషం. Let me hear.

SRIG. MUDDUKRISHNAMA NAIDU: Regarding the Statement, I will tell you Sir.

MR.DEPUTY SPEAKER: Regarding the Statement? What is your demand and what do you want to ask?

SRI G. MUDDUKRISHNAMA NAIDU: She told that she gives a Statement. స్టేట్‌మెంట్ మీద చర్చ జరిపిన తరువాత మళ్లా మేము చర్చిస్తాము అనంటున్నారు. మేము చెప్పేదేమంటే ఆ స్టేట్‌మెంట్లో ఏముందో మాకు తెలుసు. నాకు మైకివ్వండి సార్ చెబుతాను. (మైకు ఇవ్వబడింది)

సార్, మేము సుదీర్ఘంగా ఈ ల్యాండు అలాంట్‌మెంట్లు, దీంట్లో జరిగిన అవకతవకలు, అది మిస్‌యూజ్ చేయడం, దాన్ని ఉపయోగించుకోకుండా పోవడం, లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పి రైతులు, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన డికెటి భూములు, ప్రభుత్వ భూములన్నీ కూడా లక్ష ఎకరాలకు పైగా వారికి అప్పజెప్పడం, ఆ భూములు మిస్‌యూజ్ అయ్యాయని పుంఖానుపుంఖాలుగా వార్తలు వస్తున్నాయి. దానిమీద మేము అడ్జార్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం. దాంట్లో మేము మూడు అంశాలు ఇచ్చాం. కానీ మీరేమో ఒకటే తీసుకుంటామని అంటున్నారు. ఒకటేమో బ్రాహ్మణి ఇన్ఫ్రాటెక్ మీద, దాని తరువాత ఈ సెజ్‌ల మీద, మూడవది భూ కేటాయింపుల మీద, భూ మినహాయింపుల మీద ఇచ్చాము. దాని మీద ఏడు రోజులుగా మేము పట్టుపడుతున్నాం. నిన్న స్టేట్‌మెంట్ చదవడానికి గాను ఆ స్టేట్‌మెంట్ మా ముందు పెట్టారు. అందులో ఏం లేదు సార్. కావాలంటే మీరు చూడండి. ఆ స్టేట్‌మెంట్ మా దగ్గరుంది. Already, we have gone through the Statement. There is nothing in that. మేము అడిగిన అంశం ఒక్కటీ కూడా ఇందులో లేదు. ఈ రోజు లక్షల కోట్ల విలువైన భూములు అన్యాక్రాంతం చేశారు. పేదవాళ్ల నోళ్లు కొట్టారు. ఉద్యోగాలు ఒక్కటి కూడా రాలేదు. ఆ భూములపై రియల్ ఎస్టేట్ చేస్తున్నారు. దాని మీద మేము జెపిసి కావాలని పట్టుపడుతున్నాం. మేము తమరికి కూడా చెప్పాం, నివేదించాం, రిక్వెస్టు చేశాం. ఏమన్నాం? సూత్రప్రాయంగా ఒప్పుకోమని చెప్పండి. మళ్లా మీరు ఏం చర్చిస్తారో చర్చించండి. మేమేమీ కాదని చెప్పలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఒక్క నిమిషం వినండి. స్టేట్‌మెంట్‌తో మీరు శాటిస్ఫై కాకపోతే, క్లారిఫికేషన్స్ అడగండి. మీ డిమాండ్స్ మరొక్కసారి మీరు లేవనెత్తండి, ప్రభుత్వం నుండి దానికి సమాధానం వస్తుంది.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః స్టేట్‌మెంట్‌లో ఏమీ లేదు సార్. స్టేట్‌మెంట్ కాపీ మీకు పంపిస్తాము సార్. ఇదిగోండి సార్. (స్టేట్‌మెంట్ కాపీని చూపించారు) This is the Statement copy. స్టేట్‌మెంట్ మేము చూశాం సార్. దీంట్లో ఏమీ లేదు.

MR.DEPUTY SPEAKER: MudduKrishnama Naidu Garu, I am aware of that. Let the Statement first be taken forward. Then you ask clarification and reiterate your demand. Government will come forward and give reply to you. Let the debate go on.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః సార్, ఇన్ని రోజులు హౌస్‌ని స్టాల్ చేసి, ఇందులో లక్షలాది కోట్ల రూపాయలు దుర్వినియోగమయ్యాయని, ఎమ్మార్ ప్రాపర్టీస్ గాని, రహేజా గాని, హిందూజా గాని, స్పార్క్‌గేజ్ గాని, స్టార్ గేజ్ గానీ ఇవన్నీ వున్నాయి సార్. ఒక్కటి కాదు, వ్యాన్‌పిక్ గానీ చాలా వున్నాయి. ఈ అంశాలన్నింటి మీద కూడా చర్చించాలి సార్. మీరు ఒక్క 250 ఎకరాల మీదే చెబుతున్నారు.

(ఈ సందర్భంలో తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని సీపీఎం పార్టీ సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి గౌరవ ఉప సభాపతిని అభ్యర్థించసాగారు)

MR.DEPUTY SPEAKER: Similar thing కదా రంగారెడ్డి గారూ..

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః ముందు జెపిసికి ఒప్పుకోమనండి సార్. దాని తరువాత సుదీర్ఘంగా చర్చిద్దాం. ఈ భూముల అలాట్‌మెంట్లు 2004 నుండి గాని, అంతకుముందు గాని ఏమేం జరిగిందో క్షుణ్ణంగా చర్చించుకుందాం. ఇది ప్రజలకు తెలియాలి. ప్రజల ఆస్తి ఇది, ప్రజల హక్కు ఇది. దాన్ని మనం ఈ అసెంబ్లీ ద్వారా ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మన మీద వున్నది. ఈ రోజుకి ఏడు రోజులు సభ జరగనివ్వని దానికి కారణం మేమేదో చర్చిస్తాం, మీరు చర్చిస్తారు, అయిపోయింది అంటారు, మేము రద్దు చేశామంటారు. ఒక్కదానితో జరిగేది కాదు. అక్కడే హిందూజా వుంది, స్టార్‌గేజ్ వుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః అడ్జర్న్‌మెంట్ మోషన్‌లో మీ ప్రధానమైన డిమాండ్ పైన ప్రభుత్వం స్పందించింది. మీకు స్టేట్‌మెంట్ ఇచ్చారు. మీరు దాన్ని ఇంకా ముందుకు తీసుకువెళ్లండి. Please take it forward for discussion – for debate. You ask the Government further clarifications.

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః మేము మూడు అంశాలు ఇచ్చాము సార్. దాని మీదే పట్టుపడుతున్నాం సార్.

MR.DEPUTY SPEAKER: Please listen.

శ్రీమతి జె. గీతా రెడ్డి ః సార్, చర్చ జరిగితేనే అందులో వయలేషన్స్ వున్నాయా, లేవా అన్నది తెలుస్తుంది. చర్చ జరుపుకుందామని మేము అడుగుతున్నాం కదా? చర్చకు మేమెక్కడా వెనకాడడం లేదే? Day one నుంచి చర్చ జరుపుదామని మేమంటున్నాం. స్టేట్‌మెంట్ కూడా మూడు రోజులుగా రెడీగా పెట్టాం, నిన్న మీరు అనుమతించారు, మొదలుపెట్టాం. So, let them take it forward Sir. అక్కడున్నటువంటి బ్రాహ్మణీయా, ఇన్ఫోటెక్ విషయమా, ఇంకొకటా ఆ మూడింటి గురించి మాట్లాడమనండి సార్. We are ready to debate on these issues. మేమిచ్చినటువంటి స్టేట్‌మెంట్ విషయమై..

శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడుః సార్, ఒక్క నిమిషం మైకివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఒక్క నిమిషం వుండండి. ధర్మాన ప్రసాదరావు గారూ...

శ్రీ ధర్మాన ప్రసాదరావు (రోడ్లు, భవనాల శాఖ మంత్రి ): సార్, ప్రతిరోజు లాగానే ఈ రోజు కూడా టీడీపీ అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చింది, మీరు రిజెక్ట్ చేశారు.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు): చేసిందే ఆయన...

శ్రీ ధర్మాన ప్రసాదరావు : కూర్చోండి మీరు. ప్లీజ్.. మీరు ఇంత సేపు మాట్లాడినప్పుడు మేం విన్నాం కదా. మీరు ప్రభుత్వం నుంచి ఒక సమాధానం కావాలనుకుంటున్నారు కదా. కూర్చోండి. మీ ద్వారా కూర్చోమని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

(ఈ సందర్భంలో అప్పటికే తమ, తమ స్థానాల వద్ద నిలబడివున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు, శ్రీ చిన్నం రామకోటయ్య, శ్రీ డి. నరేంద్రకుమార్ గార్లు తిరిగి తమ స్థానాల్లో కూర్చున్నారు)

ఉ.9.10

అధ్యక్షా, ప్రతి రోజు మాదిరిగానే ఈ రోజు కూడా టీడీపీ వారు అడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చారు, దానిని మీరు రిజక్ట్ చేశారు. "To appoint a House Committee to enquire into the allotment of lands", already disallow చేశారు. ఈ ప్రభుత్వం గడచిన ఏడు సంవత్సరాలలో ఒక విధాన పరంగా కొన్ని భూముల్ని కేటాయించింది. అంతకు ముందు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రభుత్వం కూడా భూముల్ని కేటాయించింది. కేటాయింపులు జరిగిన తరువాత, దాని యుటిలైజేషన్‌లో గానీ, ఇతర వైలేషన్స్ కొన్ని ఉన్నాయని కొన్ని పార్టీలు అభిప్రాయపడుతున్నాయి. అది డిస్కస్ చేయడంలో తప్పేమి లేదు. ఒక పర్టికులర్ అంశం మీద రెండు హౌసులకు సంబంధించిన సభ్యులు శోధించాలంటే, కొన్ని విషయాలు అందులో ఎస్టాబ్లిష్ అవుతాయి. అవి ఏ స్థాయిలో ఎస్టాబ్లిష్ అయ్యాయి? ఏ విషయాల మీద శోధించాల్సిన అవసరం ఉంది? అనే అంశం మీద ఒక చర్చ జరిగితే బాగుంటుంది. అలాకాకుండా, ముందే జేఏసీని అంగీకరించండని వారనడం అదేమి సాంప్రదాయం? ఎప్పుడైనా అలా జరిగిందా? ఇంత సీనియర్ మెంబర్స్ ఆ విధంగా అడగొచ్చా? ప్రభుత్వానికి ఏమి అభ్యంతరం ఉంటుంది? విధానపరంగా ప్రభుత్వం భూములు కేటాయిస్తుంది. కేటాయించిన తరువాత రకరకాల దశలలో వైలేషన్స్ ఉంటే ఉండొచ్చు. ఆ ఉండే వైలేషన్స్ గురించి మీరందరూ ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే, ఏ స్థాయిలో ఇంకా శోధించాల్సిన అవసరం ఉందో చూస్తాం. ఇదేదో ప్రభుత్వం తప్పు చేసినట్లుగా జేఏసీని అంగీకరించాలి, అంగీకరించకపోతే ప్రభుత్వం ఏదో తప్పు చేసిందనే భావనను బయట ప్రజలలో కల్పించడానికి మీరు ప్రయత్నం చేయడం కరెక్ట్ కాదు.

ప్రభుత్వం ఎంత ముందుకు వచ్చింది? ఆల్‌రెడీ స్టేట్‌మెంట్ ఇచ్చింది. ఓ.కే. స్టేట్‌మెంటులో ఉండే అంశాల కంటే మీకు మెరుగైన విషయాలు తెలిస్తే, చెప్పండి. ఆ విషయాలకు సంబంధించిన క్లారిఫికేషన్స్ ఇస్తారు. శాటిస్ఫై కాకపోతే, రెండు సభలకు సంబంధించిన సభ్యులు శోధించవలసిన అవసరం ఉందనుకుంటే తప్పనిసరిగా ఆ అంశాన్ని మీ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం పరిశీలిస్తుంది. అందుచేత, ముందు భేషరతుగా మీరు అంగీకరించండనడం ఏమిటది, అసలు ఆ సాంప్రదాయం ఏమిటి? ఆ కోరికేమిటి? ఒక విషయాన్ని

చర్చించకుండా జేఏసీ వేయండి.. జేఏసీ వేయండి అంటే.. మీరు కూడా దాదాపు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని, సీనియర్ పార్టీ అని గొప్పలు చెబుతున్నారే.. 17 సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపిన అనుభవం ఉందని చెబుతున్నారే.. ఒక పేపర్ పట్టుకొని ముందుకొచ్చి జేఏసీ వేయండి.. జేఏసీ వేయండి అంటే ఏమిటా పద్ధతి? కేవలం హౌసును స్టాల్ చేయడానికి పనికొస్తుంది తప్ప, నిజంగా ఈ విషయాన్ని శోధించడానికి చిత్తశుద్ధిగా మీరు ప్రయత్నం చేసినట్లు ఎక్కడుంది? అది కరెక్ట్ కాదు. అధ్యక్షా, మీరు వారిని ఆదేశించండి, చర్చలో పాల్గొమనండి, క్లారిఫికేషన్స్ ప్రభుత్వం ఇస్తుంది. ఇంకా క్రొత్త అంశాలను వారు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే, ఆ అంశాలను కూడా శోధించాల్సిన అవసరముందనుకుంటే, ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. అంతేగానీ, ముందుగానే మీరు జేఏసీ.. జేఏసీ.. అంటే అది భావ్యం కాదు. కేవలం హౌసును స్టాల్ చేసి, బిజినెస్‌ని జరగనివ్వకుండా చేసుకునే దానికి మీ ప్రయత్నం పనికొస్తుంది తప్ప, ప్రజలకు ప్రయోజనం చేకూరే నిమిత్తం మీరు వ్యవహరించడం లేదన్నది తమరి ద్వారా సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. వారు చర్చకు రావాలని నేను కోరుతున్నాను.

(At that juncture Sri Gali Muddukrishnam Naidu was on his legs seeking an opportunity to speak)

(MR.DEPUTY SPEAKER : Please leave it at that.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు గారు తమకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ ఉప సభాపతి గారిని విజ్ఞప్తి చేయసాగారు)

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : అందులో క్లారిటీ అడిగేదిఏముంది? మీకు మరోసారి ప్రొసీజర్ ఎక్స్‌ప్లెయిన్ చేసి, మీకు విజ్ఞప్తి చేశారు. క్లారిటీ ఏముంది దాంట్లో.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి మరియు శ్రీ జి. మల్లేష్ తమకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ ఉప సభాపతిని అభ్యర్థించసాగారు)

MR.DEPUTY SPEAKER : I can not allow discussion.

(ఈ సందర్భంలో టీడీపీకి చెందిన సభ్యులు "జేఏసీ వెయ్యాలి " అంటూ నినాదాలు చేయసాగారు)

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఆల్‌రెడీ అడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చారు. You should also be reasonable. Government has laid a Statement on the Table of the House. Please go through the Statement. Government is ready to clarify any doubts.

(అంతరాయం)

శ్రీ డి.నరేంద్ర కుమార్ ః మీరు ప్రభుత్వాన్ని ఎందుకు కాపాడుతున్నారు సార్?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ప్రతి రోజు మనం ఈ విధంగా ప్రశ్నోత్తరాల సమయాన్ని వేస్ట్ చేసుకొని, ఈ విధంగా మనం సభా సమయాన్ని వృధా చేసుకోవడం సబబు కాదు.

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి మరియు శ్రీ జి. మల్లేష్ తమకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ ఉప సభాపతిని అభ్యర్థించసాగారు)

MR.DEPUTY SPEAKER : Ranga reddy garu and Mallesh garu both of you also should be reasonable. మీరు కూడా ఈ రోజు మీ అడ్జెర్న్‌మెంటు మోషన్ ఇచ్చారు. మీ కోరిక మేరకు I have called for the Floor Leaders Meeting. You have also emphasized the same feeling.

శ్రీ డి.నరేంద్ర కుమార్ ః అధ్యక్షా, మీరు ప్రభుత్వాన్ని ఎందుకు కాపాడుతున్నారు ?

(ఈ సందర్భంలో సభ్యులు శ్రీ జూలకంటి రంగారెడ్డి మరియు శ్రీ జి. మల్లేష్ తమకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ ఉప సభాపతిని అభ్యర్థించసాగారు)

MR. DEPUTY SPEAKER: You should follow the established procedure. After debate you can raise a demand.

శ్రీ డి.నరేంద్ర కుమార్ ః స్టేట్‌మెంట్లో ఏముందో మీరు చెప్పండి సార్. తప్పుడు సమాచారాన్ని సభ ముందు ఉంచారు.

(అంతరాయం)

శ్రీ జి.మల్లేష్ః అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు శ్రీ ధర్మాన ప్రసాదరావు గారు ముందుకొచ్చి, సమస్యను వ్యక్తం చేయండనే విషయాన్ని చెప్పారు. నిన్న పరిశ్రమల శాఖా మంత్రిగారు " మెస్సర్స్ బ్రాహ్మణి ఇన్‌ఫ్రాటెక్ " ప్రైవేటు సంస్థకు సంబంధించిన విషయంలో ఒక స్టేట్‌మెంటునిచ్చారు. ఆ స్టేట్‌మెంటు ఏమి ఋజువు చేస్తుందంటే, దొంగలకు భూమిని కట్టబెట్టినట్లు రుజువు చేస్తుంది. ఎందుకు చెబుతున్నానంటే, 45 వేల మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ఆ సంస్థ, ఒక్కరికి కూడా ఉద్యోగం ఇవ్వలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః మీ డిమాండు ఏమిటో చెప్పండి.

శ్రీ జి.మల్లేష్ (బెల్లంపల్లి)ః ఎకరం కోటి రూపాయల విలువ కలిగిన భూమిని కేవలం రూ.20 లక్షలకు అమ్మేశారు. దీని విషయంలో వాళ్లు తమ అష్యూరెన్స్‌ను, తమ అగ్రిమెంటును అమలు జరపలేదు. ఇటువంటి అంశాల పైన హౌసు కమిటీ వేయండి. ఇటువంటివి చాలా అంశాలు ఉన్నాయి. ఆ అంశాలన్నింటినీ శోధించడానికి జేపిసీని వేయండి సార్.

MR.DEPUTY SPEAKER : Every day you reiterate the same thing.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడ) ః అధ్యక్షా, అయిదారు రోజుల నుండి ఈ సమస్య పైననే సభ వాయిదా పడుతుంది. తమరి ద్వారా ప్రభుత్వానికి మా విజ్ఞప్తి ఏమిటంటే, మీరు పట్టుదలకు పోకండి. స్టేట్‌మెంటును మీరిస్తున్నారు, స్టేట్‌మెంటు పైన చర్చించిన తరువాత మీరు సంతృప్తి చెందకపోతే మీరు హౌసు కమిటీ డిమాండు చేయండి, అప్పుడు ఆలోచిస్తారనే పద్ధతిలో తమరు కూడా చెబుతున్నారు.

MR.DEPUTY SPEAKER: That is an established procedure.

శ్రీ జూలకంటి రంగారెడ్డి ః ప్రభుత్వం వైపు నుంచి మంత్రి గారు గాక, మీరు దీని మీద చర్చించుకుందాము, హౌసు కమిటీ వేయాలన్నప్పుడు మేము ప్రభుత్వ పరంగా వేయడానికి ముందుకు వస్తామని ఒక మాట చెప్పమనండి. ఎందుకంటే, వేల కోట్ల రుపాయల విలువ కలిగిన భూములు గనుక మనందరి మీద బాధ్యత ఉంది. అందుకొరకే దీని పైన చర్చ జరగాలి. మీ చిత్తశుద్ధిని మీరు రుజువు చేసుకోండి. ప్రభుత్వం వైపు నుంచి మీరు ఆ రకమైన పద్ధతుల్లో మీరు ముందుకు రండి, దీని పైన చర్చించుదాం. టెక్నికల్‌గా జేఎల్‌సీ వేయడానికి అవకాశం లేనప్పుడు హౌసు కమిటీ వేసినా అభ్యంతరం లేదు. ఆ రకంగా ముందుకు రావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.

శ్రీ ఎం.శ్రీధర కృష్ణారెడ్డి (నెల్లూరు సిటి)ః అధ్యక్షా, ఈ బడ్జెట్ సమావేశాలు 24 రోజుల నుంచి జరుగుతుంటే, కేవలం రెండు రోజులు మాత్రమే క్వశ్చన్ అవర్ జరిగింది. జీరో అవరైతే కేవలం ఒక్క రోజు మాత్రమే జరిగింది. ఎందువల్లంటే, క్వశ్చన్ అవర్ అయిన తరువాత ప్రతి పక్ష పార్టీ గానీ ఏ పార్టీ గానీ గొడవలు చేసినా పర్వాలేదు. ఎందుకంటే, వాళ్లు ఏ విధంగానైతే అడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చారో అదే విధంగా రాష్ట్రంలో థర్మల్ ప్లాంట్ల మీద మేము కూడా అడ్జర్న్‌మెంటు మోషన్ ఇవ్వడం జరిగింది.

(అంతరాయం)

ఈ రోజు బ్రాహ్మణి ఇన్ఫ్రాటెక్ మీద, అదే విధంగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ దగ్గర కేటాయించిన భూముల మీద తెలుగుదేశం పార్టీ వాళ్లు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. కానీ, రాష్ట్రంలో ఎక్కడెక్కడ కేటాయించిన భూముల గురించి, వాటి సమస్యల మీద చర్చ జరిగిన తరువాత ముఖ్యమంత్రి గారు రెవ్యూ చేస్తామన్నారు. వారు రెవ్యూ చేసినా లేక హౌసు కమిటీ వేసేందుకైనా ప్రభుత్వం ముందుకు రావాల్సిన అవసరముంది. కాబట్టి మొట్టమొదట చర్చ జరిగినప్పుడు ఎక్కడెక్కడ ఏమేమి సమస్యలున్నాయనేది ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ల వలసిన బాధ్యత శాసన సభ్యులందరి మీద ఉంది. ఎందుకంటే, వాళ్లిచ్చింది ఒకటి, మేమిచ్చింది ఒకటి, మరొకళ్లు మరొక అంశం మీద అడ్జర్న్‌మెంటు మోషన్ ఇచ్చి ఉన్నారు. చర్చ జరిగినప్పుడు అనేక అంశాలు ప్రభుత్వం దృష్టికి రావడం జరుగుతుంది. అనంతరం దాని మీద ప్రభుత్వం ఏమి సమాధానమిస్తుందో చూసుకున్న తరువాత అవసరమైతే ఆ రోజు హౌసు కమిటీ గానీ జేఎల్‌సీ గానీ వేసేదానికి మనందరం పట్టుబట్టే అవకాశం ఉంది. కాబట్టి, ముందు చర్చ జరగాలనేది మా అభిప్రాయం.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! ہمارے حیدرآباد میں دکنی زبان میں ایک کہاوت ہے:
''اوروں کی مٹھائی کی دکان پہ نانا کی فاتحہ''۔ صاحب! اس کا مطلب یہ ہے کہ۔۔۔

ఉ. 9.20

Sir, it means that there is a sweet shop which belongs to a person, and I am distributing the sweets on my grandfather’s name. Sir, it is just like that.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! مطلب یہ ہے کہ یہ زمین وقف بورڈ کی ہے، لیکن کسی کو اس کی پرواہ ہی نہیں ہے۔

Sir, this land belonged to the Wakf and nobody is concerned or bothered about this. The Statement which has been given also does not mention as to who owns this land. Documentary evidences are there that the land belonged to the Wakf. Not only Brahmini Infra Tech land but elsewhere also Wakf lands have been distributed left and right. Hinduja is having Power Plant on Wakf land. NTPC is having power plant on Wakf land. Port is also there on Wakf land. Sir, this land also belonged to the Wakf Board. Microsoft is on Wakf land. IFB is on Wakf land.

Sir, I would like to ask as to why the fact that the land belonged to Wakf is not covered in the Statement. That is why all the Opposition parties and my party made a demand for constitution of House Committee or a Joint Legislative Committee. That would take care of this issue.

I would like to come on record and say where is the Government heading to? The Government has become a landless Government. There is no land available with the Government. Left and right they have distributed the land. 26,000 acres of land has been given to the Port. Can you just imagine the state of affairs of the State? But still nobody is bothered. I would like to make a request through you to the Government that when the Government is going to debate or accept the demand of all the Opposition parties for constituting a Joint Legislative Committee, and the lands belonging to the Wakf Board, which have been encroached by the Government and allotted by the Government should also be addressed in that Committee. This is our demand. Let us not waste our time any further. The Government can straightaway announce that they are constituting a Joint Legislative Committee so that we can transact other business of the House.

MR.DEPUTY SPEAKER: I am willing to allocate time for each party to debate on this issue. After this you can raise your demand once again. That is the standard procedure.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! یہ زمین وقف بورڈ کی ہونے کے باوجود منسٹر صاحب کے بیان میں اس کا کوئی تذکرہ ہی نہیں ہے۔ صاحب! کیا یہ وقف بورڈ کی زمین نہیں ہے؟

جناب ڈپٹی اسپیکر (Mr.Deputy Speaker): اویسی صاحب! ضرور۔ آپ wakf land کے بارے میں ضرور بات کیجئے۔ Debate کے وقت آپ بات کیجئے۔ آپ کے records آپ گورنمنٹ کو دیجئے۔ آپ debate کیجئے۔

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! میں وہی تو بولنے کے لئے حکومت سے گزارش کر رہا ہوں، لیکن وہ یہاں اس کا ذکر ہی نہیں کر رہے ہیں۔

శ్రీ జి. కిషన్‌రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, బ్రాహ్మణి ఇన్‌ఫ్రాటెక్‌కు సంబంధించిన విషయం ఒక్కటే కాకుండా రాష్ట్రంలోని వేలాది ఎకరాల భూమి అది కూడా ప్రభుత్వ భూమి, ప్రైవేట్ భూమి, రైతుల భూమి, అసైండ్ భూమి, వక్ఫ్ బోర్డ్ భూమి, ఎండోమెంట్స్ మొదలైన భూములన్నింటిని ప్రైవేట్ వ్యక్తులకు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు, పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలకు ఈ ప్రభుత్వం బలవంతంగా కట్టబెట్టడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో గాని పట్టణ ప్రాంతాలలో గాని స్మశాన వాటికలకు కూడా స్థలం లేదు, ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం లేదు. రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితులున్నప్పుడు ప్రభుత్వ భూములను ఈ రకంగా పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టడం అన్యాయం. నేను ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే ఈ రాష్ట్రంలో ఏయే పరిశ్రమకు ఎంత భూమిని కేటాయించారు, అసలు వారికి ఎంత అవసరం, వారు ఎంత భూమిని వాడుకున్నారు, ఎంత ఇన్‌వెస్ట్‌మెంటు పెడతామని వారు మీతో MOU చేశారు. ఇప్పటివరకు ఎంత ఇన్‌వెస్ట్‌మెంటు పెట్టారు? ఎన్ని ఉద్యోగాలిస్తామని వారు మీతో చెప్పారు? ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలిచ్చారు? ఈ అంశాలన్నింటిపైన సమగ్రమైన చర్చ జరగాలని భారతీయ జనతాపార్టీ తరఫున కోరుతున్నాను. మొత్తం భూముల వ్యవహారంపైన ఈ శాసన సభలో సమగ్రమైన చర్చ జరగాల్సిన అవసరమున్నది. చర్చ జరిగిన తర్వాత సబంధిత విషయంపై ఖచ్చితమైన దర్యాప్తు జరపాల్సిన అవసరమున్నది. మీరు ముందుగా విధానపరమైన ప్రకటనను ప్రకటించాలి. అక్రమంగా ఆక్రమించుకున్న భూములు, అక్రమంగా కట్టబెట్టిన భూములు, అనవసరంగా ఉన్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సిన అవసరమున్నది. ఆ భూముల మీద ఈ ప్రభుత్వానికి మరియు పేద ప్రజలకే అధికారం ఉంటుంది తప్ప పెద్ద పెద్ద పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టే అధికారం లేదు.

అదే విధంగా, రాష్ట్రంలో చాలా ప్రమాదకరమైన పరిస్థితులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఇన్‌వెస్ట్‌మెంట్లు లేవు, ఇన్‌వెస్ట్‌మెంట్లను ఎవరూ రానివ్వడం లేదు. మనం రాజకీయ కోణంలో నుంచే భూముల వ్యవహారం చూస్తున్నామే తప్ప అవసరమైన కంపెనీలకు రైతులను ఒప్పించి అయినా సరే ప్రభుత్వ భూములను ఇవ్వాల్సిన అవసరమున్నప్పటికీ అవి కూడా ఇవ్వడం లేదు. ఈ రాజకీయపరమైన పోటీతత్వం జరిగినట్లైతే ఖచ్చితంగా ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క పరిశ్రమ కూడా రాదు.

MR.DEPUTY SPEAKER: Good point.

శ్రీ జి. కిషన్‌రెడ్డిః ఈ విషయంలో ప్రభుత్వం గానీ రాజకీయ నాయకులు గానీ సమీక్ష చేసుకోవలసిన అవసరమున్నదని తెలియజేస్తున్నాను.

(కొందరు టి.డి.పి సభ్యులు **"భూసేకరణ, కేటాయింపులు, బదలాయింపులపై సమగ్ర విచారణకు ప్రభుత్వం JLC వేయాలని** " రాసి ఉన్న ప్లకార్డులను పట్టుకుని JLC వేయాలి అనే నినాదాలు చేస్తూ సభాపతి పోడియం దగ్గరికి వచ్చారు )

MR.DEPUTY SPEAKER: Yes, I will give you an option. Yes Minister for Major Industries.

(టి.డి.పి సభ్యులు తమకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరుతూఅంతరాయం కల్గించసాగారు )

MR.DEPUTY SPEAKER: When I give you the opportunity you wanted the mike to be given to them.

శ్రీమతి జె. గీతారెడ్డిః అధ్యక్షా, చర్చ కావాలని కొంత మంది ఫ్లోర్ లీడర్స్ చెబుతున్నారు, కొంత మంది సభ్యులేమో చర్చ వద్దంటున్నారు. చర్చ జరుపుకుందామని మేమంటున్నాము. ప్రతిపక్ష సభ్యులు ఎన్ని అలిగేషన్స్ చేస్తున్నారో ఆ అలిగేషన్స్‌ను క్లారిఫై చేసే అవకాశం మాకివ్వాలి. సభ్యులు కిషన్‌రెడ్డి గారు మాట్లాడుతూ అసలు రాష్ట్రంలో ఒక్క ఇండస్ట్రీ కూడా రాలేదని అన్నారు. తేది. 23.02.2011 న ఇరవై ఆయిదు వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఒక్క రోజున ముఖ్యమంత్రి గారు క్లియర్ చేశారు. ఇంకా మూడు లక్షల పెట్టుబడులు పైప్‌లైన్‌లో ఉన్నాయి. మహీంద్రా అండ్ మహీంద్రా వాళ్లు 250 కోట్ల రూపాయలతో గ్రౌండ్ బ్రేకింగ్ సర్వే చేస్తున్నారు. టాటా కంపెనీ వారు కూడా మూడు యూనిట్లతో రావడం జరిగింది. రైటెన్ కంపెనీ వచ్చింది, రాయల్ ఎన్‌ఫీల్డ్ వస్తున్నది, ఇలా కంటిన్యూవస్‌గా కంపెనీలు వస్తుంటే ఇండస్ట్రీలు రాలేదని సభ్యులు కిషన్‌రెడ్డి గారు చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉన్నది. ఇండస్ట్రీస్ గురించి ముఖ్యమంత్రి గారు ఒకటికి రెండు సార్లు రెవ్యూ తీసుకోవడం జరిగింది. అన్ని వివరాలను కూడా తెప్పించుకుంటున్నారు. ల్యాండ్ అనగానే చాలా బ్రాడ్ బేస్డ్ అయిపోతుంది, అసలు ఎక్కడెక్కడ ల్యాండ్స్ ఇచ్చారు, not only industries, IT industries, Ports, different sections, different sectors, different departments కు సంబంధించినవి లక్ష ఎకరాలు ఇచ్చారని జనరల్‌గా ప్రతిపక్ష సభ్యులు చెప్పడం సరైన పద్ధతి కాదు. We have all the information. చర్చ జరిగితే ప్రతి ఇన్‌ఫర్మేషన్ వస్తుంది.

(వెయ్యాలి, వెయ్యాలి, JLC వెయ్యాలి అనే నినాదాలు టి.డి.పి సభ్యు లు కొనసాగించారు)

శ్రీమతి జె. గీతారెడ్డిః ప్రతిపక్ష సభ్యులు మమ్మల్ని తప్పు పడుతున్నారు. నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం IMG భారత్ గురించి మాట్లాడక తప్పదు. వాళ్లు మమ్మల్ని ఇంత తప్పు పడుతున్నారు. IMG భారత్ ఇదే భూమి పక్కన శంషాబాద్, మామిడిపల్లి ల్యాండ్ పక్కనే 450 ఎకరాలను కేవలం ఎకరాకు ఇరవై అయిదు వేల రూపాయలకు వారిచ్చారు, మేము అదే భూమిని ఎకరాకు ఇరవై లక్షల రూపాయలకు ఇచ్చాము. అంటే అసలు ధారాదత్తం చేసింది ఎవరు సార్? This is all about IMG Bharat.

(కొందరు టి.డి.పి సభ్యులు JLC వేయాలి అనే నినాదాలు కొనసాగించారు )

MR.DEPUTY SPEAKER: I am deeply disappointed. Very, very disappointed. ఈ విధంగా మనం సభను ప్రతి రోజు స్తంభింపచేసుకోవడం చాలా బాధాకరమండీ. దయచేసి క్వశ్చన్ అవర్‌లోకి వెళ్దాము. క్వశ్చన్ అవర్ తర్వాత మీరు మీ అంశాల గురించి లేవనెత్తండి. Please call back your Members. This is thoroughly disappointing. We cannot run the House like this. It is very unfortunate. Everyday you cannot stall the House like this.

(కొందరు టి.డి.పి సభ్యులు JLC వేయాలి అనే నినాదాలు కొనసాగించారు )

MR.DEPUTY SPEAKER: It is very unfortunate. ప్రశ్నోత్తరాల గురించి ఎంత మంది సభ్యులు ఎదురు చూస్తున్నారనేది కూడా మీరు ఆలోచించుకోండి. మనం రాష్ట్ర ప్రజలకు ప్రయోజనం చెయ్యాలా వద్దా ?

(కొందరు టి.డి.పి సభ్యులు JLC వేయాలి అనే నినాదాలు కొనసాగించారు )

MR.DEPUTY SPEAKER: It is very unfortunate. You don't want the House to run? I am appealing to all of you once again please go back to your seats.

The House is now adjourned for half- an hour.

(The House then adjourned at 9.28 am for half-an hour)

ఉ.10.30

(స్వల్ప విరామానంతరం సభ తిరిగి ఉదయం గం.10.38 ని.లకు ప్రారంభమైనది. గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు).

* * *

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! ہاؤز آدھے گھنٹے کے لئے adjourn ہوا بولنے کے بعد آدھے گھنٹے میں بلالینا چاہئے۔ ایوان ملتوی ہونے کے بعد پورا ایک گھنٹہ ہوگیا صاحب!

( తెలుగు దేశం పార్టీ సభ్యులు, శ్రీమతి హెచ్. హేమలత, శ్రీమతి కె. లలిత కుమారి, సర్వ శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, గాలి ముద్దు కృష్ణమ నాయుడు తదితరులు వారి స్థానాల్లో నిల్చొని "జె.ఎల్.సి.ని వేయాలి, భూసేకరణ, కేటాయింపులు, బదలాయింపులపై సమగ్ర విచారణకు ప్రభుత్వం జె.ఎల్.సి.ని వేయాలి" అని వ్రాసి ఉన్న ప్లకార్డులు చేతబూని నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు).

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు (అనుబంధం-1)

MR. DEPUTY SPEAKER: I have some Condolence Motions. Please sit down. All the Questions are deemed to have been answered. దయచేసి కూర్చోండి. Please sit down. I am requesting, please sit down.

## సంతాప ప్రతిపాదనలు

1. హైదరాబాదు శాసన సభ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు, శ్రీ కె.ఎల్. నరసింహా రావు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ కె.ఎల్. నరసింహా రావు గారు 1952 నుంచి 1956 వరకు, 1957 నుంచి 1962 మరియు 1962 నుంచి 1967 సంవత్సరాల కాలంలో ఖమ్మం జిల్లా ఇల్లెందు శాసన సభ నియోజక వర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2011వ సంవత్సరం మార్చి16వ తేదీన మరణించారు.

**ఉ.10.40**

2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కాజా రామనాథం గారి మృతిపట్ల సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తపరుస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది. శ్రీ

కాజా రామనాథంగారు 1967వ సంవత్సరం నుండి 1972వ సంవత్సరం వరకూ, 1972వ సంవత్సరం నుండి 1978వ సంవత్సరం వరకూ కృష్ణా జిల్లా ముదినేపల్లి శాసన సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసారు. వారు అంచనాల సమితికి అధ్యక్షులుగా పని చేసారు. 2011వ సంవత్సరం మార్చి నెల 17వ తేదీన మరణించారు.

వీరి ఆత్మలకు శాంతి చేకూర్చాలని ప్రార్ధిస్తూ, రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దాము.

( సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది )

## 2010-2011 సం.పు అనుబంధ అంచనాల సమర్పణ

MR.DEPUTY SPEAKER: Presentation of supplementary estimates.

SRI ANAM RAMA NARAYANA REDDY (Minister for Fainance): I beg to present the supplementary estimates for 2010-11.

MR.DEPUTY SPEAKER: Motion moved, supplementary estimates are presented.

Let us move into zero hour.

## సభా కార్యక్రమం
## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

(పోడియం వద్దకు కొందరు తెలుగుదేశం పార్టీ సభ్యులు చేరుకొని "JLC " వేయాలని నినాదాలు చేయసాగారు)

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, మరొకసారి తమ ద్వారా సభ్యులను కోరుతున్నాను. డిబేట్ జరిగిన తరువాత .......

( అంతరాయం )

గ్రావిటిని బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తామని చెప్పినప్పటికీ, వారు ఈ విధంగా చేయడం సరైనది కాదు. తమ ద్వారా వారిని సహకరించవలసిందిగా కోరుతున్నాము. చర్చలో వారు చెప్పే అన్ని అంశాలు చర్చించుకోవచ్చు. వారు కేవలం బ్రాహ్మణీ ఇన్‌ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌కి సంబంధించి స్టేట్‌మెంట్ వచ్చిందని అంటున్నారు. దానితోబాటు మిగతా వాటికి సంబంధించి కూడా చర్చలో తెలుసుకోవచ్చు. భూ కేటాయింపుల విషయంలో ఈ అంశాన్ని తీసుకురావడానికి ఆస్కారం ఉంది. కానీ ఈ విధంగా ఎప్పుడూ జరగలేదు. ఇంతకుముందు ధర్మాన ప్రసాదరావు, గీతారెడ్డి గార్లు అప్పీల్ చేయడం జరిగింది. ఇప్పుడు కూడా చెబుతున్నాను. స్టేట్‌మెంట్ మీద చర్చకు వారిని సహకరించవలసిందిగా కోరుతున్నాను. వారికి కూడా

తెలుసు. సీనియర్ సభ్యులు ఉన్నారు. ఎప్పుడూ ఈ విధంగా జరగలేదు. పార్లమెంట్‌లో ఏ విధంగా జరిగిందో ఆ విధంగా జరగాలని పదే పదే పట్టుబడుతున్నారు.

పార్లమెంట్‌లో ప్రధానమైన అంశం నాటి సిఏజి రిపోర్ట్ మేరకు, సుప్రీం కోర్ట్ అబ్జర్వేషన్ మేరకు ప్రభుతం ప్రజా సంక్షేమాన్ని ఆలోచన చేసి చేయడం జరిగింది. చర్చకు వారు ఎందుకు జంకుతున్నారో అర్థం కావడం లేదు. చర్చలో వారు చెప్పే ప్రతీ అంశాన్ని పాజిటివ్‌గా తీసుకుంటాము. వారు చేసే ఆరోపణలను ఎదుర్కొనే బాధ్యత మా మీద ఉంటుంది. ఈనాడు ఇండస్ట్రియల్ పాలసీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గత 6 సంవత్సరాల నుండి రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనే కాంక్షతో, ఉద్దేశ్యంతో తగిన విధంగా పాలసీ నిర్ణయాలను పాజిటివ్‌గా తీసుకోవడం జరిగింది. ఈనాడు ఎక్కడయినా ప్రొసీజరల్ ఇబ్బందులు ఉంటే, తప్పకుండా వాటిని వెలికితీయాలనే ఉన్నాము. దాన్ని గురించి రెవ్యూ చేయడం జరుగుతోంది. వారి డిమాండ్ విషయంలో తరువాత ఆలోచన చేయడం జరుగుతుంది.

ఈ రోజు శాసన సభ చర్చల గురించి ఉంది. ప్రజలకు అన్నీ తెలియచేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. తెలుగు దేశం పార్టీ వారు సహకరించడం లేదు. ఇండస్ట్రియల్ ఎన్విరాన్‌మెంట్ పొల్యూట్ అయ్యే అవకాశం ఉంది. అనేక పారిశ్రామికవేత్తలు మన రాష్ట్రంలో పెట్టుబడి పెట్టాలని ముందుకు వస్తున్నారు. గీతారెడ్డి గారు కూడా చెప్పారు. రూ.25,000 కోట్ల పెట్టుబడులు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న తరుణంలో కేవలం దీనిని రాజకీయం చేయాలనే ఇలా చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాలనే ఉద్దేశ్యాన్ని ఖచ్చితంగా ఖండిస్తున్నాను. మేము ప్రతీ నిర్ణయం ఈ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కొరకే తీసుకుంటున్నాము. వారు చెప్పే ప్రతీ అంశానికి తగు విధంగా జవాబు చెప్పే ఆలోచనతో ఉన్నాము. గీతారెడ్డి గారు అనేకసార్లు చెప్పారు. మరొక్కసారి అప్పీల్ చేస్తున్నాము. ఈ శాసన సభలో దానికి సంబంధించి జవాబు రావాలంటే అది చర్చ ద్వారానే అవుతుంది. ప్రజాస్వామిక పద్ధతిలో చర్చ ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవచ్చు. నిన్న ఎస్.సి, ఎస్.టి.,ల సమస్యల మీద జరిగిన చర్చ తరువాత రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా స్పందించిందో ఈ రాష్ట్ర ప్రజలందరూ గమనించడం జరిగింది. ఒక పాజిటివ్ హెల్త్ ఎన్విరాన్‌మెంట్‌ని క్రియేట్ చేసే బాధ్యత మన మీద ఉంది.

మా సభ్యులు ప్రశ్నోత్తరాలకు సంబంధించి వేసిన ప్రశ్నలు ఉంటున్నాయి. ఇక్కడ పరిస్థితి ఇలా ఉంది. ప్రతి రోజూ ట్రెషరీ బెంచీల ద్వారా సభ నడవాలనే పాజిటివ్ దృక్పథంతో వస్తున్నారు. ఇక్కడ పరిస్థితి చూస్తే సభ్యులందరూ నిరాశ చెందుతున్నారు. అందరూ సహకరిస్తే చర్చిద్దాము. వారు చేసే ఆరోపణల మీద తప్పకుండా స్పందించే అవసరం ఉంది. వారికి అనుమానాలు ఉన్నాయి, ఆరోపణలు చేస్తున్నారు. వాటిని నివృత్తి చేసుకోవడానికి ఆస్కారం ఉంది. కాబట్టి సభా సమయాన్ని వినియోగించుకోమంటున్నాను. సభా సమయాన్ని వృధా చేయకుండా ముందుకు తీసుకువెళ్లాలని తమ ద్వారా సభ్యులను కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : అధ్యక్షా, అధ్యక్షా.....

MR.DEPUTY SPEAKER: I will give you an opportunity, please ask them to come back. I will give you an opportunity. ఈ విధంగా పోడియం దగ్గరకు రావడం ఏమిటి? It is crossing tolerable limits.

ఎన్నో రోజుల నుండి అందరిని సహకరించవలసిందిగా కోరుతున్నాను. ముందు చర్చించండి. తరువాత మీ డిమాండ్‌ని మరొకసారి అడగండి. Please ask them to come back.

( పోడియం వద్ద ఉన్న తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలను చేరుకున్నారు )

శ్రీ డి. నరేంద్రకుమార్ : అధ్యక్షా, మంత్రి గారు సుభాషితాలు బాగా చెప్పారు. ఎందుకంటే, మా ఆవేదన అంతా ఒకటే. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1,20,000 ఎకరాలు అంటే, రూ.3.00 కోట్ల విలువైన భూమి నిర్వీర్యం అయింది. అది ఎవరి సొమ్ము ? ఆ ఆస్తి ఎవరిది? ప్రభుత్వ ఆస్తులు, పేద రైతుల ఆస్తులు. దళితులకు ఇచ్చిన భూములను బలవంతంగా లాక్కొని ప్రభుత్వంలోని పెద్దలకు కట్టబెట్టారు. మంత్రి గారు మాట్లాడారు. పరిశ్రమలకి వేల ఎకరాలు ధారాదత్తం చేసి సంవత్సరాలు అవుతున్నా ఒక్క రూపాయి కూడా రాలేదు. ఒక్క ఉద్యోగము లేదు. ఈ రాష్ట్రంలో ఆ పరిశ్రమలకని భూములు తీసుకొన్నవారు కోటీశ్వరులయ్యారు.

ఉ.10.50

MR.DEPUTY SPEAKER : Why don't you discuss all that in the debate.

శ్రీ డి. నరేంద్రకుమార్ : నేను కోరేది ఒక్కటే. ఈ రోజు ప్రభుత్వం ఇచ్చిన స్టేట్‌మెంట్ ఏమిటి? ప్రభుత్వం ఒక్క 'బ్రాహ్మణీ ఇన్‌ఫోటెక్' కంపెనీకి సంబంధించిన సమాచారాన్ని ఇక్కడ పెట్టి, మమ్మల్ని చర్చించమంటే ఎట్లా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : వారు దాన్ని సవరించారు కదా. స్టేట్‌మెంట్‌లో అదనపు సమాచారం కావాలంటే వారు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు.

శ్రీ డి. నరేంద్రకుమార్ : ఈ రాష్ట్రంలో ఉన్న కేటాయింపుల విషయాన్ని మేము గతంలో కూడా ఈ సభ దృష్టికి తీసుకువచ్చాం. అన్ని రాజకీయ పార్టీలు నేడు జె.ఎల్.సి. గురించి కోరుతున్నాయి. లక్షలాది ఎకరాలను ధారాదత్తం చేశారు. ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కోట్లాది రూపాయలను సంపాదించుకొన్నారు. బ్రాహ్మణీ స్టీల్స్‌కి సంబంధించి ఈ సభలోనే చర్చ జరిగింది. ప్రభుత్వం గనులను వారికి కేటాయించింది. వారు గనులను త్రవ్వుకొన్నారు. కోటీశ్వరులయ్యారు. ఆనాడు మేము సభలో చర్చిస్తే, వారు ప్రెస్‌మీట్స్ పెట్టి మమ్మల్ని పిచ్చి తిట్లు తిట్టారు. ఈ రోజు వారు ఫ్యాక్టరీ పెట్టమని అంటున్నారు. నష్టపోయింది ఎవరు? ఈ రాష్ట్రం కాదా? ఈ రాష్ట్ర సంపదను వారు కొల్లగొట్టలేదా? ఇన్ని అంశాలు ఈ రాష్ట్రంలో ఉంటే, ఈ రోజు ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది. చర్చకు మేము సిద్ధమని చెప్పాము. కాకపోతే, సూత్రప్రాయంగా మీరు ఒక అంగీకారాన్ని తెలపండి. భూ కేటాయింపులపై మీ నీతి నిజాయితీ, మీరు చెప్పే శ్రీరంగనీతులు.... మీరు చెప్పే విషయాల్లో నీతి నిజాయితీ ఉంటే, ఈ చర్చ జరిగిన తరువాత కమిటీ వేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పండి. ఆ విధంగా ఇప్పటి వరకు మీరు చెప్పకపోవడానికి కారణమేంటి? ఎవర్ని రక్షించడానికి? ఎవరి కోసం ఇలా చేస్తున్నారని అడుగుతున్నాను.

MR. DEPUTY SPEAKR : Leave it at that. మన సభా సంప్రదాయలను బట్టి, ప్రొసీజర్స్‌ని బట్టి, ఖచ్చితంగా చర్చలో పాల్గొని ప్రభుత్వానికి అన్ని అంశాలు మీరు చెప్పండి. చర్చ జరిగిన తరువాత మీ డిమాండ్స్‌ని ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. అవసరమనుకొంటే, Government will respond. All the Members are united in their appeal, the Government will respond. Statement is laid on the table. Please participate in the debate.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : సభని తప్పుద్రోవ పట్టించే విధంగా మంత్రి గారి సమాధానం ఉంది. అసలు ఇన్‌కార్పోరేట్ కాని కంపెనీకి భూ కేటాయింపులు ఇచ్చారు. మంత్రి గారి స్టేట్‌మెంట్‌లో ఆ విషయం ఎక్కడా ప్రస్తావనకు రాలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మీరు స్టేట్‌మెంట్ విషయమై మాట్లాడతానంటే, నేను సమయం కేటాయిస్తాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ : మూడు కోట్ల లక్షల విలువైన ప్రభుత్వ ఆస్తులను ధారాదత్తం చేశారు. పార్లమెంట్‌లో సభాపతి గారు అన్ని పక్షాల వారిని పిలిచి, వారి సమక్షంలోనే కమిటీ వేయడానికి ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. మేము కూడా అదే చెపుతున్నాం. ప్రభుత్వం ముందుకు వచ్చి ఈ కేటాయింపులపై కమిటి వేస్తామని ఒక సూత్రప్రాయమైన అంగీకారాన్ని తమరి దగ్గరకి వచ్చి చెప్పమనండి. ఐ.టి. డాక్యుమెంట్ సార్..

MR.DEPUTY SPEAKER : Leave it at that. మీరు చర్చలో పాల్గొనండి.

(కొంత మంది తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు పోడియం వద్దకు వచ్చి 'జె.ఎల్.సి.' వేయాలంటూ పదే పదే నినాదాలు చేశారు.)

శ్రీ దానం నాగేందర్ (కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి) : అధ్యక్షా, ఏ విషయాన్నైనా చర్చించాలంటే మనకు ఒక ప్రొసీజర్ ఉంది. మీరు డిస్కషన్‌కి అలా చేశారు. అశోక గజపతిరాజు గారు లెజిస్లేటివ్ అఫైర్స్ మంత్రిగా గతంలో పనిచేశారు. సభలో డిస్కస్ చేయకుండా, ఏదైనా కమిటీని వేసిన పద్ధతి, సాంప్రదాయం మన సభలో గతంలో ఎప్పుడైనా ఉందా? అని అడుగుతున్నాను. ఈ రోజు వీరు మాట్లాడుతున్న ఈ విషయాన్ని చూస్తుంటే, చర్చ లేకుండానే 'జె.ఎల్.సి.' వేయమని అంటున్నారు. ఈ విషయంలో వారికి నీతి నిజాయితీ ఉంటే, ఈ అంశంపై థరోగా డిస్కస్ చేయమనండి. డిస్కస్ చేసిన తరువాత వారి డిమాండ్ చెప్పమనండి. వారు డిస్కస్ చేస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయి. గతంలో వారు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్నారు. ఆనాడు వారు కేటాయించిన భూముల విషయం, ఎల్ అండ్ టి, రహేజా, ఇతర భూ కేటాయింపుల విషయం కూడా డిస్కషన్ జరిగితే చర్చకు వస్తాయి. తొలుత తెలుగుదేశం నాయకులు జైలుకి వెళతారు. జె.ఎల్.సి. కాదు. వారు జైలుకి వెళ్లే ప్రమాదం ఉంది, అందుకే వారు డిస్కషన్‌కి ముందుకు రావడం లేదు. అందుకే డిస్కషన్ అవసరం లేదని అంటున్నారు. దమ్ము, ధైర్యం ఉంటే డిస్కషన్‌కి రమ్మనండి. డిస్కషన్ జరిగిన తరువాత వీరి బండారం బయట పడుతుంది.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER : Please don't talk like that. సభా గౌరవాన్ని కాపాడుకోడానికి అందరం ప్రయత్నం చేయాలి. ఒక అర్బ్నెకరు కించపరచుకొంటే మనకు ఏ మాత్రం గౌరవం కాదు. తప్పండి అది. please don't say like that.

(అంతరాయం)

(కొంత మంది తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు పోడియం వద్దకు వచ్చి 'జె.ఎల్.సి.' వేయాలంటూ పదే పదే నినాదాలు చేశారు.)

డా. జె. గీతా రెడ్డి :అధ్యక్షా, వారు ఒక అలిగేషన్ చేశారు. అన్నిటికీ మా దగ్గర జవాబులు, డీటేల్స్ ఉన్నాయి. ఈ విషయమై చర్చిస్తే వాస్తవాలు తప్పకుండా బయటకు వస్తాయి. రాష్ట్ర ప్రజలకు కూడా విషయాలు తెలుస్తాయి. ఆంధ్ర ప్రదేశ్ గురించి 'క్యాటో' అనే ఒక U.S. based study జరిగింది. ఆ స్టడీ గురించి Economic Times లో 16th of March 2011లో వచ్చింది. " Andhra Pradesh అలాగే exemplary A.P, this is another statement by an Economic expert. పూర్తిగా ఓర్వలేని తనంతో ప్రకటిస్తున్నారు. కాబట్టి చర్చ జరగాల్సిందే. నేను వారిని అడుగుతున్నాను, 'చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 'దేవోస్' వంటి ఎన్నో ఎకనామిక్ సమిట్స్‌కి వెళ్లారు. ఆ విధంగానే ఇక్కడ ఎన్నో ఎకనామిక్ మీట్స్ పెట్టడం జరిగింది. 300 ఎమ్.ఓ.యు.లపై వారు సంతకం చేశారు. అందులో కొన్నే వచ్చాయి. కేవలం 285 ఎమ్.ఓ.యు.లే వర్తించాయి. అంటే, ఆయన్ని మేం తప్పుపట్టడం లేదు. పెట్టుబడులు రాబట్టడానికి ప్రయత్నం చేశారు. దేశ దేశాలు తిరిగారు. మేము ఇక్కడ ఉన్నాం. పెట్టుబడులు వస్తున్నాయి. లక్షలాది ఎకరాల ల్యాండ్స్ అంటున్నారు, ఎక్కడ లక్షల ఎకరాల ల్యాండ్స్ సార్? వాస్తవాలు, స్టాటిస్టిక్స్ అన్నీ మా దగ్గర ఉన్నాయి. ఎంత ల్యాండ్ ఇచ్చాము, ఎవరికి ఇచ్చాము, ఆ సమాచారమంతా నా దగ్గర ఉంది. I have figures also. Non performance ఉన్నటువంటి వాటిని క్యాన్సిల్ కూడా చేయడం జరిగింది. కంపెనీలకు ఇచ్చిన తరువాత 60 వేల ఉద్యోగాలను క్రియేట్ చేశాం. ఎక్కడా ల్యాండ్‌ని కొల్లకొట్టలేదు.

MR. DY.SPEAKER : I request all the Floor Leaders to come to my Chambers.

The House is adjourned till 12.00 p.m.

**(The House then adjourned at 10.59 a.m. to meet again at 12.00 p.m.)**

మ. 12.20

**విరామానంతరం శాసన సభ మధ్యాహ్నం 12.20 గంటలకు సమావేశమైంది.**
**గౌరవ ఉప సభాపతి  అధ్యక్ష స్థానం వహించారు. )**

★★★

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి (కొనసాగింపు)

MR. DEPUTY SPEAKER:  We had an elaborate meeting in my Chambers with all the Floor Leaders.

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! وقف بورڈ کی زمینوں کے بارے میں بولنے کے لئے حکومت سے کہیئے ۔ پوری اوقافی زمینیں left and right لے رہے ہیں صاحب! ہماری تو کوئی زمین بچی ہی نہیں۔ وقف بورڈ کی زمینوں کے بارے میں تو کچھ کہا ہی نہیں جا رہا ہے۔

MR. DEPUTY SPEAKER (Uravakonda):  I will give each one of you an opportunity to once again raise the demand and let the Government respond to that.

SRI P. KESHAV( without mike) : Let them come forward.

MR. DEPUTY SPEAKER: I will give you mike Mr. Keshav. Ask your members to please sit down.

Please sit down (with the members)

. Keshav Garu from T.D.P. Without going into the subject, please go into the demand.

## సభా కార్యక్రమం

## ఐ.టి. మరియు సెజ్‌లకు భూకేటాయింపుల గురించి చర్చ

శ్రీ పి.కేశవ్: అధ్యక్షా, నేను ఎప్పుడూ వయలేట్ చేయను.  వారం రోజులుగా ప్రధాన ప్రతిపక్షంతోబాటు ఇతర  ప్రతిపక్షాలన్నీ కూడా ఈ సమస్య మీద గట్టిగా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నది ఒకే ఒక అంశం మీద

సార్.  అది ల్యాండ్స్ మీద. మీరు ఒక పేదవాడి దగ్గర నుంచి భూమిని లాక్కుని, ఎకరం, అర ఎకరం భూమిని కూడా లాక్కుని  ఒక నయా ధనస్వామ్య వర్గాన్ని, నయా భూస్వామ్య వర్గాన్ని తయారు చేశారు.  వాళ్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నారు. అంతా ల్యాండు బ్యాంకు ఏర్పాటు చేసుకున్నారు.  నిజంగా వాటి మీద మీరు చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వానికి నష్టం వస్తుంది. భూముల మీద గుత్తాధిపత్యం పెరిగిపోయింది.  ఈ రోజు మేం ప్రభుత్వానికి చెప్పిందేమిటంటే  పారిశ్రామిక వేత్తలకు  న్యాయం జరగాలి.  పరిశ్రమలకై పెట్టుబడులు రాష్ట్రంలోకి రావాలి.  తద్వారా ఈ రాష్ట్రంలో వున్నటువంటి  యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు నాయుడు గారు ఆదర్శప్రాయంగా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళితే, 1994 వ సంవత్సరం నుంచి  ఈ రాష్ట్రంలో భూముల కేటాయింపులు చేసిన తర్వాత, ఈ విషయాన్ని గురించి నేను  ఎందుకు చెప్పవలసివచ్చిందంటే సార్, మంత్రి నాగేందర్ గారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గారి మీద అనుచితమైనటువంటి  వ్యాఖ్యలు ఉదయం చేశారు కాబట్టే  చెప్పవలసి వచ్చింది.  1994 వ సంవతరం నుంచి భూముల కేటాయింపుల మీద ఇవాళ మేము సమాచార హక్కు చట్టం కింద  తీసుకుంటే సార్, 1994 సంవత్సరం కేటాయించిన భూములన్నింటిలోనూ ఈ రోజు ఉల్లంఘనలు లేకుండా  రాష్ట్ర యువతకు ఎంప్లాయిమెంట్ వచ్చింది సార్. రాష్ట్ర ప్రజానీకానికి ఎంప్లాయ్‌మెంట్ వచ్చిందండీ.  2004 సంవత్సరం నుంచి జరిగినటువంటి కేటాయింపులేవైతే ఉన్నాయో,  ఈ లక్షా 25 వేల ఎకరాల భూమి ఉందో,  దాని ద్వారా కేవలం 48 వేల మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి సార్.  ఈ రోజు ఒక వైపు  రాష్ట్రానికి పెట్టుబడులు రాలేదు. ఈ రోజు పొద్దున  మంత్రి గారు  రూ. 25 వేల కోట్లు పెట్టుబడులు  వచ్చాయని గొప్పగా  చెప్పుకున్నారు.

నేను ఎందుకు చెబుతున్నానంటే  గుజరాత్ రాష్ట్రం రూ. 25 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చుకుంది. ఈ రాష్ట్రం ఒకప్పుడు అగ్రగామిగా వున్నప్పుడు పారిశ్రామిక వాతావరణాన్ని బాగుపరచాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు నాయుడు గారు ఆ రోజు  దేశానికి  దిక్సూచిగా  నిలచి  భూమి కేటాయింపులు చేశారు.  దాని ఫలితాలు రాష్ట్రానికి వచ్చాయి.  2004 లో మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 5 ఎకరాలకు పైబడి చేసిన భూ కేటాయింపులన్నింటి మీదా  సమీక్ష చేసే  వాటన్నింటినీ ఆమోదించారు.  వాటిని మళ్లీ లిబరలైజ్ చేశారు.  సో  చంద్రబాబు నాయుడు గారు ఏ రకమైన పొరపాటూ చేయలేదని మీ ప్రభుత్వం స్క్రూటినైజ్ చేశారు.

MR. DEPUTY SPEAKER:  You want to use this opportunity once again Keshav Garu. You are going deeper and deeper into the subject.

శ్రీ పి. కేశవ్: పలు సందర్భాలలో వారు మాట్లాడారు కాబట్టి  for settting the records straight నేను చెబుతున్నాను సార్. అది కూడా  రికార్డెడ్ స్టేట్‌మెంటే.  మా ఉద్దేశ్యం ఏమంటే ఒక వైపు 2004 వరకూ ఆమోదించారు. సార్, మేం కోరేదేమంటే  రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి, పెట్టుబడులు రావాలి.  దానికి తగ్గ విధంగా రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు రావాలి.  కాని ఈ రోజు అది ఉపాధి పేరుతో, పెట్టుబడుల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారిపోయింది. ఈ రోజు ఒక క్లాసిక్  ఎగ్జాంపుల్‌గా బ్రహ్మణి ఇన్ఫ్రాటెక్‌ను చూపించారు.   మా డిమాండ్సు ఏమంటే ఈవేళ  రాష్ట్ర ప్రభుత్వం ఆరు సంవత్సరాలుగా వాళ్లు చేయవలసిన పనిని చేయకుండా నిద్రపోతున్నారని మేము శాసన సభలో ప్రస్తావన చేస్తే ముఖ్యమంత్రి గారు రివ్యూ చేస్తామని అంటున్నారు. ఇప్పటి వరకు ఎన్నింటిని రివ్యూ చేశారు, అందులో ఎన్ని ఉల్లంఘనలు జరిగినాయి? ఎందుకు నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలకు కేటాయించిన భూములను క్యాన్సిల్ చేయలేక పోతున్నారు? మళ్లీ వాటిని ఈ రోజున రివ్యూ చేస్తామని చెబుతూ మభ్యపెట్టే  ప్రయత్నం చేస్తున్నారు. కాబట్టి మీ రివ్యూ మీద మాకు

నమ్మకం లేదు. మీ ప్రభుత్వం పని తీరు మీద నమ్మకం లేదు. మీ ప్రభుత్వం ఈ శాసన సభకు జవాబుదారి అన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, ఖచ్చితంగా ఏ పేద, దళితుల భూములను, ముస్లిమ్‌ల భూములను మరియు ఇతర వర్గాలకు చెందిన నిరుపేదల భూములను సెజ్‌ల పేరుతో బలవంతంగా లాక్కున్నారో, వాటి ద్వారా మీరు ఒక నయా భూస్వామ్య వర్గాన్ని తయారు చేశారు. అందుకు వ్యతిరేకంగా మేము ఈ రోజు జాయింట్ లెజిస్లేటివ్ కమిటీని వేయమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వంలోని కొందరు మంత్రులు ఈ రోజు ఉదయం మమ్మల్ని అడిగినప్పుడు, మేము సభలో చర్చ పెట్టినట్లైతే, ప్రభుత్వానికి సహకరించడానికి, ఒక అడుగు ముందుకు కూడా వేయడానికి సిద్ధంగా ఉన్నామని వారితో చెప్పడం జరిగింది. మేము చర్చకు అంగీకరిస్తున్నాం. అయితే ప్రభుత్వాన్ని మేమడిగేది ఒకటే. ఏమిటంటే, ఎక్కడైతే మేము తప్పులను ఎత్తిచూపిస్తున్నామో, వాటికి ఖచ్చితంగా ప్రాధమికంగా అక్కడ అన్యాయం జరిగిందని, అక్రమాలు జరిగాయని మేము నిరూపణలతో చూపిస్తాం. ఆ విధంగా చూపించిన వాటి పైన మీరు జె.ఎల్.సీని వేయడానికి ముందుకు రండి. ఇక అంతకు మించి మేమేమి చేయలేం. మా డిమాండ్ ప్రైమాఫేసీ కేస్ ఎక్కడైతే ఉందో, వాటి మీద విచారణ చేయడానికి సిద్ధంగా లేరా? దయచేసి ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడాలి. ఆ పాపంలో పాలుపంచుకున్నటువంటి వాటిని గురించి చెప్పుకోవడానికి ఈ రోజు ఈ శాసన సభ వారికి వేదిక అని చెబుతున్నాం. రియల్ ఎస్టేట్ వ్యాపారం వాళ్లు చేసుకుంటుంటే, ఈ ప్రభుత్వం ★★ [•] లాగ పనిచేస్తున్నదని బయట ప్రజలు అనుకుంటున్నారు. కాబట్టి ఖచ్చితంగా వాళ్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలంటే జె.ఎల్.సీని వేయాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (గృహ నిర్మాణ శాఖ మంత్రి): అధ్యక్షా, ప్రతి రాష్ట్రానికి ఒక ఇండస్ట్రియల్ పాలసీ ఉంది. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక ఇండస్ట్రియల్ పాలసీ చేశారు. తరువాత వచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరొక పారిశ్రామిక విధానాన్ని అవలంభించింది. ఆ పారిశ్రామిక విధానం ద్వారా భారత దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒక అగ్రగామిగా తీసుకువచ్చేందుకు దోహదపడడమే గాకుండా అభివృద్ధి చెందినటువంటి పరిస్థితి ఏర్పడింది. కాకపోతే ఇక్కడ తేడా ఏమిటంటే, చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పరిశ్రమలకు ఉచితంగా భూములను కేటాయిస్తే, రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత కాలంలో ఆ భూములకు రేటు కట్టి ఇచ్చారు. మరి ఉచితంగా భూములను ఇచ్చిన వారు పెద్ద ★★ రేటు కట్టి భూములను ఇచ్చిన వారు ఏ ★★ అవ్వాలండి? ఆ విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత భూములకు రేటు కట్టి పరిశ్రమలకు వాటిని కేటాయించినటువంటి పరిస్థితి కల్గింది. ఉచితంగా భూములను ఇచ్చిన ఆయన ఎంత ★★ ఉండాలి? ఆ రేటు కట్టి భూముల్ని తీసుకున్నాయన ఎంత బ్రోకరై ఉండాలి?

అధ్యక్షా, సీనియర్ శాసన సభ్యులు కేశవ్ గారు మాట్లాడిన ఆ మాటలను రికార్డుల నుంచి తొలగించాలని నేను కోరుతున్నాను. లేనట్లైతే, చంద్రబాబు నాయుడు గారు ఇంకా పెద్ద ★★ అనేటటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. అందువల్ల వారు వాడిన మాటలను రికార్డుల నుంచి తీసివేయవలసిందిగా మిమ్మల్ని నేను కోరుతున్నాను.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరు సభ్యులు పోడియంలోకి వెళ్లారు)

---

[•] Expunged as ordered by the Chair.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: What is objectionable, please withdraw Keshav Garu. Please do not go into that. It is not appropriate. What is inappropriate, in the interest of the House, please withdraw those words.

శ్రీ పి.కేశవ్: అధ్యక్షా, బాధ్యతాయుతమైనటువంటి మంత్రులు ఉదయాన ఏ రకమైనటువంటి కామెంట్స్ చేసినా మౌనంగానే మేము వాటిని భరిస్తున్నాం. నేను చెప్పింది నా వ్యక్తిగత అభిప్రాయం కాదు. బయట ప్రజలు ఏమనుకుంటున్నారు అన్న దాన్ని ఈ సభ ద్వారా వాళ్ల దృష్టికి తీసుకువచ్చాను. వాళ్లు అది నిజం కాదని నిరూపించుకోవాలంటే ఈ శాసన సభ వేదిక ద్వారా నిరూపించుకోమని చెప్పండి.

MR. DEPUTY SPEAKER: Anything found objectionable will be removed from the records.

Please go back to your seats. Please sit down.

ఉ.12.30

(పోడియం దగ్గర వున్న టిడిపి సభ్యులు .. భూసేకరణ, కేటాయింపులు, బదలాయింపులపై సమగ్ర విచారణకు ప్రభుత్వం జెయలసి వేయాలి అని రాసి వున్న పేపర్ బ్యానర్స్‌ను సభలో ప్రదర్శిస్తూ, వేయాలి వేయాలి జెయలసి వేయాలి అంటూ పదేపదే గట్టిగా నినాదాలు చేయసాగారు.)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : దయచేసి మీరు వెళ్లండి. ఇతరులు కూడా మాట్లాడాలి కదా! దయచేసి మీరంతా వెళ్లి కూర్చోండి. (కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి) మీ పార్టీకి అవకాశం వచ్చినపుడు మీరు మాట్లాడుదురు గానీ . I will give you an opportunity. Since he (P. Kehsav) has not withdrawn, the words will be removed from the records. Please, call back your members. All the Party Leaders also need to give their opinion. Please, call back your members. Please, resume your seats.

(On the advice of Hon'ble Deputy Speaker, the Members belonging to TDP, who have been at podium, went back and resumed their seats. )

శ్రీ యం. శ్రీధర కృష్ణారెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలో ప్రభుత్వ భూములను ఐటి కంపెనీలకు గానీ, అదే విధంగా పోర్టులకు గానీ, థర్మల్ పవర్ ప్లాంట్లకు గానీ, సెజ్‌లకు గానీ మనం ఎందుకు ఇస్తున్నామంటే , గత ప్రభుత్వం గానీ ఈ ప్రభుత్వం గానీ, అక్కడ ఇండస్ట్రీస్ వస్తే డెవలప్‌మెంటు వస్తుంది, ఉద్యోగాలు వస్తాయని. మన అవసరాలను బట్టి మనకు ఎంత వరకు ఉపయోగం వుంది, అక్కడ వాళ్లకు ఇవ్వవలసిన ఎకరాలు ఎన్ని తదితర విషయాలను కూడా గమనంలోకి తీసుకోవాలి ప్రభుత్వం . ఎందుకంటే ఈ రోజు ఒక థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం అక్కడ వాళ్లకు వాస్తవంగా ఎన్ని ఎకరాల అవసరం వుంది, ఎన్ని ఎకరాలు ఇస్తున్నారు, ఈ రోజు రాష్ట్రంలో మనకు ఎంత పవర్ అవసరం వుందన్నది కూడా చూడవలసిన అవసరం వుంది. అంతే గానీ అవసరానికి మించి కేటాయింపులు చేసినా, అదే విధంగా ఇచ్చిన భూములను వాళ్లు సద్వినియోగం చేస్తున్నారా లేదా అనే విషయాన్ని కూడా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ఎందువల్లనంటే, ఈ రోజు కాకినాడ సెజ్‌ను తీసుకుంటే – అక్కడ రెండు వేల ఎకరాల అవసరముంటే గత ఐదు సంవత్సరాల నుంచి

భూసేకరణ చేస్తూనే వున్నారు, పది వేల ఎకరాలు సేకరించాలని అంటున్నారు గానీ ఇప్పటికీ అక్కడ సెజ్ పూర్తి కాలేదు. ఈ రోజు బ్రాహ్మణి స్టీల్ ప్లాంటుకు భూములు ఇచ్చారు గానీ అక్కడ ప్లాంటు పెట్టడం లేదని వాళ్లు ముగించారు. వాళ్లకు కేటాయించిన గనులను కూడా ప్రభుత్వం వెనక్కి తీసుకోవలసిన అవసరం వుందని నేను చెబుతున్నాను. ఈ రోజు శంషాబాదులో బ్రాహ్మణి ఇన్‌ఫ్రాటెక్‌కు ఐటి కంపెనీకోసం స్థలం కేటాయించారు, అక్కడ తమకు స్థలం ఇస్తే ఎంతో మందికి ఉద్యోగాలు ఇస్తామని వాళ్లు చెప్పడం జరిగింది. కానీ ఇంత వరకు అక్కడ కంపెనీ మొదలు కాలేదు. కాబట్టి వీటన్నింటి మీద ఒక హౌస్ కమిటీ వేసి, రెవ్యూ చేసి ఎక్కడెక్కడ ల్యాండ్స్ ఇచ్చారు, ఏ పర్పస్ కోసమైతే ఇచ్చారో ఆ పర్పస్ సర్వ్ అవుతోందా లేదా, సర్వ్ కాకపోతే ఆ ల్యాండ్‌ను ప్రభుత్వం వెనక్కి తీసుకోవలసిన అవసరం వుంది. ఏ ల్యాండ్స్ అయితే ఇచ్చారో వాటికి అనుబంధంగా ఇచ్చినటువంటి గనులను కూడా వెనక్కి తీసుకోవలసిన అవసరం వుంది. ఎందుకంటే రాష్ట్రంలో పరిశ్రమలు వస్తే ఉద్యోగాలు వస్తాయని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మనకు ఉపయోగం ఉంటుందనే ఉద్దేశంతోటే మనం వాళ్లకు భూములు ఇవ్వడం జరుగుతోంది గానీ ఇవి జరగనప్పుడు మాత్రం వాటన్నింటినీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవలసిన అవసరం వుంది.

ఈ రోజు నెల్లూరు జిల్లాలో 32వేల మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంటు ఏర్పాటుకు పర్మిషన్ ఇచ్చిన విషయాన్ని మనం చూస్తున్నాం . ఈ రోజు 32వేల మెగావాట్ల థర్మల్ ప్లాంటు అవసరం వుందా లేదా అనే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుంది. ఎందుకంటే మన రాష్ట్రానికి కేవలం 12వేల మెగావాట్లు సరిపోతుంది. కానీ ఒక్క నెల్లూరు జిల్లాలోనే 32వేల మెగావాట్ల థర్మల్ ప్లాంటుకు అనుమతి ఇవ్వవలసిన అవసరం వుందా లేదా అన్నది ప్రభుత్వం ఆలోచించాలి. సోంపేట, కాకరాపల్లిలో ఏమి జరిగిందో నెల్లూరు జిల్లాలో కూడా అదే జరిగే అవకాశం వుంది. నెల్లూరులో రిలయన్స్ వాళ్లకు ....

MR. DEPUTY SPEAKER: Please, do not go into details. ఇవన్నీ మీరు డిమాండ్స్‌లో మాట్లాడండి. డీటెయిల్స్‌లోకి వెళ్లకండి. మరొకసారి మీకు అవకాశం ఇస్తాను. If you all agree for a discussion, అప్పుడు మాట్లాడండి, ఇప్పుడు కాదు.

శ్రీ యం. శ్రీధర కృష్ణారెడ్డిః ఇదొక్కటే చెబుతాను సార్. రిలయన్స్ ఇండస్ట్రీస్ వాళ్లు పవర్ మన రాష్ట్రానికి ఇస్తున్నారు. మొత్తం 1570 ఎకరాలు వాళ్లకు ఇవ్వడం జరిగింది. అందులో 583 ఎకరాల ప్రభుత్వ భూమి వుంది, ఎండోమెంట్ ల్యాండ్‌కు సంబంధించి 510 ఎకరాలుంది, అదే విధంగా 500 ఎకరాలకు పైగా ప్రైవేటు ల్యాండు వుంటే, ఎకరం రూ.7.70లక్షల చొప్పున వాళ్ల దగ్గర డబ్బు కట్టించుకున్నాం . అదే వేరే చోట ఇచ్చిన థర్మల్ ప్లాంట్లకు సంబంధించైతే ఎకరా రూ.60 చొప్పున కొంతమందికి, రూ.40 వేల చొప్పున మరి కొంత మందికి ఇచ్చారు.

MR. DEPUTY SPEAKER: Please, do not go into details. డిమాండ్స్ మీద చర్చ వచ్చినపుడు అందులో పాల్గొని మాట్లాడండి . ప్రస్తుతం మీ డిమాండ్ ఏమిటో చెప్పండి.

శ్రీ యం . శ్రీధర కృష్ణారెడ్డిః అధ్యక్షా, మేము కోరుతున్నదేమంటే, మొత్తం దీని మీద చర్చ జరగాలి. ఈ రోజు ప్రభుత్వం ద్వారా ఒక మంచి మెస్సేజ్ వెళ్లవలసిన అవసరం వుంది. ఎవరైతే రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టాలనుకుంటున్నారో వాళ్లకు ప్రభుత్వం అనేక రాయితీలు ఇస్తోంది, వాళ్లకు ఉపయోగకరంగా వుంటోంది.

కానీ అందరికీ ఒకే విధంగా , ఒకే పద్ధతిలో జరగాలన్నది మా డిమాండ్ .  కాబట్టి దీని మీద చర్చ అవసరం, elaborate గా చర్చ జరిగితే ప్రజలకు, అదే విధంగా ఇక్కడ వున్నటువంటి సభ్యులకు తెలిసే అవకాశం వుంది కాబట్టి దీని మీద బాగా చర్చ జరిగి, తదుపరి ఏ కమిటీ వేయాలన్నది నిర్ణయించాలి, ప్రభుత్వం ప్రతి దాని మీద రెవ్యూ చేస్తే బాగుంటుంది. ఎందుకంటే ఈ రోజు అనేక భూములు వేస్ట్‌గా పడి వున్నాయి కాబట్టి ఎవరికైతే ప్రభుత్వం పరిశ్రమల కోసమని భూములు కేటాయించిందో వాళ్లు ఆ పరిశ్రమలను పెడతారో లేదో తెలుసుకోవలసిన అవసరం వుంది కాబట్టి దాని మీద చర్చ జరగాలని కోరుతున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Mr. Hon'ble Deputy Speaker, Sir, Before putting across my party's demand, I would like to on react what the Hon'ble Minister for Industries Mrs. Geeta Reddy had spoken in the House before the House was adjourned a little while ago. She was mentioning about the industrial growth in the State. The industrial growth of the State is totally a different subject, nor the demand which is being made by all the Opposition Parties for a Joint Legislative Committee or a debate on the subject of land allotment to companies, it has nothing to do with the industrial development or growth nor we want the industrial growth of the state to be affected because of our demand. We are not here to bring some misunderstandings for the industrial or business houses. The only thing is, the purpose of allotment of Government land has been defeated and the agreement between the Government and any company was violated. The promises made to the State Government to develop that particular land was violated. The promises made by that company to create so many jobs were violated. This is why, all the opposition parties are demanding for a J.L.C. or a debate on the subject. That does not mean that the opposition parties are against the industries or businessmen or against the companies from coming to the State of Andhra Pradesh nor the debate is going to affect the industrial growth of the State in any way. In fact, this debate is going to happen or a Joint Legislative Committee is going to be constituted, I am sure, the industrial growth of the State would increase one thousand times more as what it is now. Then the facts would come out. People really have misused that. I will give you one example. The T.D.P. Office is there in Banjara Hills. Opposite to that, Chiran Palace is there. It was the land belonging to the erstwhile ruler of Hyderabad. It was acquired and handed over to the Forest Department. We see so much of environmental clearances were received but this Government has allotted some extent of land to a Seven Star Hotel. Is it not violation of Forest Act? There are so many such examples.

మ. 12.40

You are just allotting left and right. Then, where is the availability of land with the Government now? What about Botanical garden? It is the same thing. In the case of Rajiv Gruhakalpa it is the same thing. At the same time, I want to go on record and say that I have been demanding for a long time but my demand has not, yet, been redressed so far.

MR. DEPUTY SPEAKER: It is leading us to a point where during the debate or discussion all these things can be highlighted so that the Government can take a note of that and inform the august House.

SRI AKBARUDDIN OWAISI: I am just coming to what you are saying. I would like to enlighten this august House that as to how many times this august House has discussed the same issue of allotment of land? How many questions have come up in this House? Not once but four times we had a discussion. Three times we had a question. One question from Keshav also came up. We had a debate on assigned

lands. We had a debate on Government lands allotment. What are the results? That is why, we are demanding a House Committee or Joint Legislators Committee should be constituted and at the same time when we are discussing about allotment of Government land my Party made a demand not once but several times that they are not Government lands but Wakf lands which have been allotted. I have mentioned about violations also. I want to bring one violation to the notice of this august House once again. I have been raising this issue. The Wakf land of Hussaini Shah Vali Rahmatullahi Alaih has been allotted to Lanco Hills. The land is allotted and I have a copy of the G.O. It is clearly mentioned that the land has been allotted for I.T Development Park. Are the Lanco people developing IT Park there? No. There residential apartments are being constructed and they are selling each apartment for Rs. 3 crores, Rs. 4 crores and Rs. 6 crores. That is Wakf land. That is why, these violations are happening. The International Airport is again on the Wakf land. In the case of Brahmani Info Tech at Shamshabad it is again Wakf land. Ali Saap Ashour Khana is Wakf land of 500 acres. Who is responsible for it? Darga Mir Momin Chuk admeasuring 200 acres is Wakf land. Alur Electronic City is coming on a Wakf land. Where ING land has been allotted is a Wakf land. They are all Wakf lands. All Wakf lands have been allotted left and right.

Gangavaram Port is Wakf land and it is Alamgiri Mosque. Then Hinduja and NTPC. They are given Ishaq Madani Wakf land. So many Wakf lands have been distributed either by the TDP regime or the Congress regime. Both of them have allotted left and right and distributed the Wakf lands. We want when the discussion comes up all these points should be clarified. When the statement was given by the Hon'ble Minister for Major Industries, Madam Githa Reddy, nothing has been mentioned about the Wakf lands. Sir, why she has not mentioned about the Wakf lands?

Sir, another thing is either in the case of the Indian Business School or Infosis it is Wakf land. Every thing is Wakf land and that why, we are saying.

Dr. J. GITHA REDDY: Sir,

SRI AKBARUDDIN OWAISI: We have had a discussion. Madam let me complete and say that not once but several times the issue has been discussed in this House but no results have come. That is why, we are saying that either a House Committee or a Joint Legislators Committee should be constituted. Not only House Committee or Joint Legislators Committee should be constituted but, a time frame should be given to the Committee and their findings or recommendations should be immediately implemented and accepted by the Government. That is the only way. Then only results will come. If not, nothing will happen. If the Government gives an assurance that if the Opposition parties can give documentary evidence at the time of debate that so and so violation has happened and if the Government is giving then and there an order and say that they are cancelling such allotments and that they would constitute a JLC or House Committee then my Party would agree for debate. On the other hand, if you do not want to constitute a House Committee or JLC and if you do not want to do anything and say 'let us have discussion, we say and go, you hear and go' then things are going to be the same. We do not want such a discussion. We demand House Committee or JLC. From my Party it is our demand.

MR. DEPUTY SPEAKER: His main demand is inclusion of Wakf lands in the statement.

Ho

ouseశ్రీ గుండా మల్లేష్: అధ్యక్షా, మన పరిశ్రమల శాఖా మంత్రి గీతారెడ్డి గారు చాలా సున్నితమైన మనస్తత్వం కలిగి, చక్కగా జవాబు చెప్పగల శక్తి సామర్థ్యాలు గలవారు. మన రాష్ట్రంలో జరుగుతున్న భూ కుంభకకోణాల వ్యవహారాలు చూస్తే ప్రజలంతా ప్రభుత్వాన్ని ఏమనుకుంటున్నారోనని అనిపిస్తుంది. మంత్రి

గారు నిన్న మెస్సర్స్ బ్రాహ్మణీ ఇన్‌ఫ్రాటెక్ ప్రయివేట్ లిమిటెడ్‌కు సంబంధించిన దాని మీద శాసన సభలో ఒక నివేదిక ఇవ్వడం జరిగింది. వారు ఒక ప్రకటన చేశారు. దానిలో 250 ఎకరాల భూమి ఈ కంపెనీకి ఇచ్చామని తెలిపారు. అంతేకాకుండా ఎకరా భూమి రూ.20 లక్షలకు ఇచ్చారని చెప్పారు. కాని ఆ భూమి విలువ ఎకరానికి రూ.1కోటి విలువ ఉంటుందని సర్వత్రా ప్రజలు చెబుతున్న విషయం . 45వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని స్పష్టంగా ఆ కంపెనీ ఒప్పుకుంది. కాని ఇప్పటికి 45మందికి కూడా ఉద్యోగాలు ఇచ్చిన దాఖలాలు లేవు. దాని మీద మన ప్రభుత్వమే నోటీసు ఇచ్చామని తెలిపింది. కాని ప్రభుత్వమంటే వారికి భయం లేదు. సమీక్ష చేస్తామని అంటున్నారు. సమీక్షతో సమస్య పరిష్కారం కాదు. ఆ భూములు ప్రయివేటు సొత్తు కాదు, ప్రభుత్వానికి అప్పచెప్పవలసిన అవసరం ఉంది. దీనితోపాటు మన రాష్ట్రంలో ఎన్ని పరిశ్రమలకు, ఎన్ని సెజ్‌లకు ఎంత భూమి ఇచ్చారో తెలపవలసిన అవసరం ప్రభుత్వం మీద ఉంది. ఈ రాష్ట్ర ప్రజలకు, పాలకులకు, మీకు, మాకు అందరికి తెలుసు. ఓబుళాపురంలో గాలి జనార్ధన్‌రెడ్డి గారు ఆ భూమిలో ఉండే ఖనిజసంపదను అంతా ఎత్తుకు వెళ్లాడు. తరువాత ఇప్పుడు ఆ భూమిని అప్పచెబుతానని ప్రకటన చేశాడు. ఆయన ఈ భూములను చూపించి రూ.400కోట్లు వివిధ బ్యాంకుల ద్వారా అప్పు తీసుకున్న వార్తలున్నాయి. బయ్యారం మైన్స్‌కు సంబంధించి ...........

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: సెజ్‌ల గురించి ప్రధానంగా చర్చ జరుగుతున్నప్పుడు వాటి గురించే మాట్లాడండి.

శ్రీ గుండా మల్లేష్: బయ్యారం మైన్స్ విషయంలో ఇక్కడ చర్చ చేశాము. అది పార్లమెంట్‌కు కూడా వెళ్లింది. నిలుపుదల చేశాము. ఇటువంటివి అనేకం ఉన్నాయి. భూ కుంభకోణాలన్నీ బయటకు రావాలని ప్రభుత్వానికి కోరిక ఉందని మంత్రులందరూ పదే పదే చెబుతున్నారు. వీటి మీద హౌస్ కమిటీ కాని జెఎల్‌సి కాని వేయాలని సిపిఐ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, సమయం అంతా వృధా అవుతుంది. విద్యార్థులు ఇప్పుడు నడుస్తున్న పరిస్థితులు చూసి నవ్వుకుంటున్నారు.

MR. DEPUTY SPEAKER: Say something positively.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: సభ జరగాలని మీకు ఆవేదన ఉంది. మీ గురించి కాదు. రాష్ట్రంలో ప్రధానమైన సంపద వేల ఎకరాల భూములు సెజ్‌లు, పరిశ్రమల పేరుతో ప్రభుత్వం కొంతమందికి కట్టబెట్టడం జరిగింది. అనేక అక్రమాలు, అన్యాయాలు జరిగాయి. అది ప్రతిపక్షాలుగా మేము చెప్పడం కాదు. రహేజా భూములు, ఎమ్.ఆర్. ప్రాపర్టీస్ మొదలైన వాటిలో పెద్ద యెత్తున అక్రమాలు, అన్యాయాలు జరిగాయని గౌరవ మంత్రులు కొంతమంది స్వయంగా చెప్పారు. ఒక మంత్రి గారు కోర్టుకు కూడా వెళ్లారు. ఒక మంత్రి గారు ప్రకటనలు కూడా ఇచ్చారు.

మ.12.50

MR. DEPUTY SPEAKER: For more than two to three times the Government has clarified it. It is an individual thing. You are again going on record saying that.

శ్రీ జె. రంగారెడ్డి : అధ్యక్షా, విజిలెన్స్ వారు నిర్ధారించినప్పటికీ కూడా వాస్తవాలపై చర్య తీసుకోలేకపోయారు.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, పదే పదే ప్రతిపక్షానికి సంబంధించిన గౌరవ సభ్యులు చెబుతున్నారు. Individual capacity లో ఎవరైనా కోర్టుకు వెళ్తే , దానికి ఈ ప్రభుత్వాన్ని తప్పుబట్టడం సబబు కాదు. అనేక సార్లు ఈ విషయంలో స్పష్టం చెప్పడం జరిగింది. ఈ రోజు as a Minister nobody has gone to Court, Sir.This is for the information of the Hon'ble Members.

శ్రీ జె. రంగారెడ్డి: మా రిక్వస్ట్ ఒక్కటే సార్.

( శ్రీ పి.కేశవ్ చే అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : అట్లా ఆపాదించొద్దండీ. As an individual member he has gone to the court.

శ్రీ జె. రంగారెడ్డి : ప్రతిపక్షానికి చెందిన మేమందరం కోరుతున్నాము. గవర్నమెంట్ సైడ్ నుండి మీరు మొండి పట్టుదలతో ఉండకండి. దీని పైన చర్చ జరుపుదాము. ఇక్కడ జరిగే చర్చల ద్వారానే కొన్ని విషయాలు బయటకి వస్తాయి. అందుకని, చర్చ జరిగిన తరువాత హౌస్ కమిటీ వేయాలని మేము డిమాండ్ చేస్తే హౌస్ కమిటీ వేయడానికి మేము రెడీగా ఉన్నామని ఒక మాట చెబితే సరిపోతుంది. సమయం వృధా కాకుండా పోతుంది. అంతకు ముందు ఏదో జరిగిందన్నారు. మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి అంతకు ముందు ఏమి జరిగిందో అది కూడా బయటకి తీయండి. అవన్నీ బయటకి తీయడానికి మీకు ధైర్యం లేదా? కమిటీల మీద కమిటీలు వేశారు. అవన్నీ బయటకి తీయండి. గతంలో ఉన్న ప్రభుత్వాలు తప్పు చేసినా, భూములు కాజేసినా, ప్రభుత్వ ఆస్తులు కాజేసినా మీరు అధికారంలో ఉన్నారు కాబట్టి మీ అధికారాన్ని ఉపయోగించుకొని వారి మీద చర్యలు తీసుకొని అవన్నీ వెనక్కి తీసుకోండి. వేల ఎకరాలకు సంబంధించిన సమస్య సార్. ప్రజలందరూ కూడా మన వైపు చూస్తున్నారు. దయచేసి సమయం వృధా చేయకుండా దీని పైన చర్చ జరపండి. హౌస్ కమిటీ వేయాలి. జె.ఎల్.సి వేయండి. జె.ఎల్.సి వేయడం కుదరకపోతే హౌస్ కమిటీని వేయండి. మీ చిత్తశుద్ధిని రుజువు చేసుకోండి. మీరు ఎందుకు భయపడుతున్నారు? దీంట్లో మీ తప్పులు చాలా ఉన్నాయని అర్థం అవుతుంది. అందుకని మీరు ఆ రకంగా ఆలోచించకుండా ముందుకు రండి. జె.ఎల్.సి గాని హౌస్ కమిటీ గాని వేస్తామని ప్రకటన చేసి చర్చకు అనుమతినివ్వండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, ఇక శాసన సభ అయిదు రోజులు మాత్రమే మిగిలింది. ఈ బడ్జెట్ సమావేశాలు ఇక అయిదు రోజులే. దురదృష్టం ఏమిటంటే, రాష్ట్రంలో అనేక రకాల సమస్యలపైన శాసన సభలో చర్చించవలసిన బాధ్యత మన అందరి పైన ఉంది. రాష్ట్ర ప్రజలందరూ కూడా ఏదో ఆశతో ఈ సభలో తమ సమస్యలు చర్చకు వస్తాయని ఎదురుచూసారు. మీరు పదే పదే ప్రతిరోజూ వివిధ పార్టీలు ఆందోళన చేసేటప్పుడు మీరు అంటుంటారు. ఈ శాసన సభలో అన్ని రకాల చర్చలూ చర్చకు రావలసిన అవసరం ఉంది. అకాల వర్షాలు, తుఫానులు, వరదలతో నష్టపోయినప్పుడు అన్ని రాజకీయపార్టీలు ఆందోళన చేశారు. హంగర్ స్ట్రైక్ చేసాము, అరెస్ట్ అయ్యాము. కాని, శాసన సభలో ఆ సమస్యలు చర్చకు రాకపోవడం దురదృష్టకరం. అదే విధంగా ఈ రోజు విద్యుత్ కోత, రైతులకు గిట్టుబాటు ధర ............

శ్రీ డి. శ్రీధర్‌బాబు : కిషన్‌రెడ్డి గారు చాలా రోజులు సభకు రాలేదు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏమేమి చేసామో ప్రతిపక్షాలు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ విషయంలో సభ ముందు ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇబ్బంది వచ్చినప్పుడు ఏ విధంగా నిలబడడం జరిగిందో తెలియజేశారు. వారు చెప్పేది సత్యదూరమైన విషయమని నేను కచ్చితంగా చెబుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : విద్యుత్‌కోత, రైతులకు గిట్టుబాటు ధర, జలయజ్ఞంకు సంబంధించిన ప్రాజెక్టులు ఈ రోజు త్రిశంకుస్వర్గంలో ఉన్నాయి. ఉద్యోగస్తులు తమ సమస్యల విషయంలో ప్రధాన మంత్రిని కలిసారు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన ఆందోళన, ఫీజుల రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్, మెస్ ఛార్జెస్, ఎస్.సి, ఎస్.టి, బి.సి హాస్టల్స్‌కు సంబంధించిన రెంట్ కూడా ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఎస్.సి హాస్టల్స్‌లో కరెంట్ బిల్లు కట్టక కనెక్షన్ తీసివేశారు. అంగన్‌వాడీ టీచర్స్ ఈ విధంగా అనేక సమస్యలున్నాయి. ఈ సమస్యలు చర్చకు రాలేదు. ప్రభుత్వం ఎందుకు పట్టింపులకు పోతుందో నాకు అర్థం కావడం లేదు. ఒక సభ్యుడు మాట్లాడుతుంటే చీఫ్ విప్ ఆ రకంగా కేకలు వేయడం ఏమిటి అధ్యక్షా? సభను సజావుగా నడిపించడానికి కృషి చేయవలసిన చీఫ్ విప్, మంత్రులు ఆ రకంగా కేకలు వేయడం ఏమిటి? ఇది ఏమైనా సాంప్రదాయమా? నేను ఏమైనా వయోలేట్ చేస్తూ మాట్లాడానా? మన అందరి బాధ్యత అని చెబుతున్నాను. ఈ శాసన సభలో అనేక సమస్యలు చర్చకు రాకుండా పోతున్నాయని నేను చెబుతున్నాను. స్పీకర్ గారు పదే పదే గొంతు పోయేటట్లు ప్రతి రోజు చెబుతున్నారు. వారికి సపోర్ట్ చేస్తూ మాట్లాడితే తప్పా? నేను ఎవరినీ విమర్శించడం లేదు. భూముల అలాట్‌మెంట్ విషయం ప్రధానమైన సమస్య. అక్రమంగా పేద ప్రజల భూములు, ప్రభుత్వ భూములను కొంతమందికి అలాట్ చేసారని చెబుతున్నారు. ఈ భూముల సమస్యలను పరిష్కరించవలసిన అవసరం ఉంది. దీని మీద మీరు జె.ఎల్.సి వేస్తారా, హౌస్ కమిటీ వేస్తారా, న్యాయ విచారణ జరుపుతారా అన్నది వెంటనే తేల్చి చెప్పండి. మిగతా అయిదు రోజులను సద్వినియోగం చేసుకొని, ప్రజా సమస్యలను చర్చించుకొని, ప్రజలకు మేలు చేసే విధంగా చేసి, ప్రజలు మన మీద పెట్టిన బాధ్యతను విస్మరించకూడదని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ మలు భట్టి విక్రమార్క (మధిర ఎస్.సి.): అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, చీఫ్ విప్‌గా ఉన్న నన్ను, విప్‌గా వున్న కొండ్రు మురళీ మోహన్ గారిని అరుపులు, కేకలు వేస్తున్నామని అన్నారు. దాన్ని పూర్తిగా ఖండిస్తున్నాను.

MR. DEPUTY SPEAKER: We have not yet come to that stage. He is clarifying only.

శ్రీ మలు భట్టి విక్రమార్క : ఈరోజు వారు మాట్లాడిన అంశం పైన తప్పనిసరిగా చర్చ జరగాలని గత కొన్ని రోజులుగా నేను చెబుతూనే ఉన్నాను. చర్చ జరగాలని, డిమాండ్ జరగాలని, దీంట్లో లోతుగా అధ్యయనం చేసి చర్యలు తీసుకోవాలని మంత్రులు గాని, చీఫ్ విప్‌గా ఉన్న నేను కాని అనేకసార్లు సభలో విజ్ఞప్తి చేయడం జరిగింది. విజ్ఞప్తి చేసిన ప్రతిసారి వారు చేసిన కార్యక్రమం ఏమిటో అందరికీ తెలుసు. ఇప్పుడు కూడా నేను చెప్పేది ఏమిటంటే, మనం ఏ అంశం మీద అయితే లోతుగా అధ్యయం చెయ్యాలని అనుకున్నామో, డిబేట్ చెయ్యాలని అనుకున్నామో దానిని వదిలేసి పక్కదారిలోకి వెళ్తున్నప్పుడు దానిని సరిచేయవలసిన బాధ్యత నా

పైన ఉంది. అందుకోసం నేను మీ దృష్టికి తీసుకురావడం జరిగింది. దానిని అరుపులు, కేకలుగా భావిస్తే ఇంకేమి చెప్పదలచుకున్నాను. వారి విజ్ఞతకే నేను వదిలేస్తున్నాను.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసన సభ్యులు పోడియం వద్దకు వచ్చారు)

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : వారిని మాట్లాడనివ్వండి. Please go back to your seats. We cannot go on like this. This is not proper. This is not proper. He has clarified what Mr. Kishan Reddy has said. Let us try to bring it to some conclusion. Please co-operate.. ...........

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లి నిలబడ్డారు)

డా. జయప్రకాశ్ నారాయణ్ (కూకట్‌పల్లి): అధ్యక్షా, ఏ కారణం అయినా కూడా ముప్పై అయిదు రోజుల నుండి కేవలం మూడు అంశాల మీద తప్ప దేని మీదా చర్చ జరగలేదు. బడ్జెట్ మీద కూడా చర్చ జరగలేదు. ప్రశ్నోత్తరాల సమయంలో కీలకమైన ప్రశ్నలకు సంబంధించి మీరు కొంత అవకాశం ఇచ్చారు కాబట్టి కొంత చర్చ జరిగింది.

MR. DEPUTY SPEAKER: Leave it at that. దయచేసి కూర్చోండి. Let us try to bring some finality to the issue.

డా. జయప్రకాశ్ నారాయణ్ : అలాగే విద్యుత్ మీద ప్రభుత్వం సుమోటోగా ప్రకటన చేసింది కాబట్టి దాని మీద చర్చ జరిగింది. ట్యాంక్‌బండ్ మీద ఒక దారుణమైన సంఘటన జరిగినప్పుడు ఈ సభలో చర్చ జరిగింది. ఇది మినహాయించి నాకు గుర్తున్నంతవరకూ ఈ ముప్పై అయిదు రోజుల్లో ఈ ప్రజలు ఎన్నుకున్నటువంటి ఈ సభ ప్రజల ఆశలను నెరవేర్చలేకపోయింది.

మ.1.00

ఈ సమావేశాలలో ఇంకా అయిదు రోజులే మిగిలి ఉంది. అప్రాప్రియేషన్ మీద ఎలాగూ రెండు రోజులు కేటాయించాల్సి వస్తుంది. బడ్జెట్ మీద చర్చ జరగకున్నా కూడా అదైనా జరగాలి కదా. ఇవాళ ఒక వాతావరణం ఉంది. కొంత మంది నా మీద కోప్పడవచ్చు. రోగి కోరింది ఒకటే, వైద్యుడు ఇచ్చినదీ ఒకటే అనిపిస్తుంది. సభ నడవకుండా ఉంటే మా విజయమని భావించేవారు కొందరు, సభ జరగకపోతే మాకు చాలా హ్యాపీ అని భావించేవారు మరి కొందరు.

(అంతరాయం)

MR. DEPUTY SPEAKER: Please come to the demands Jayaprakash Narayan Garu.

డా.జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, ఈ పరిస్థితుల్లో తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అనుకుంటే లాభం లేదు. రాష్ట్ర ప్రజలందరిలో భూమి, సహజ వనరుల విషయాల్లో భావి తరాలకు అన్యాయం

జరుగుతుందనే భావన నిస్సందేహంగా చాలా బలంగా ఉంది. దానిలో మూడు రకాల అంశాలున్నాయి. ఒకటి, పెద్దఎత్తున భూముల కేటాయింపులు, రెండు, జాతికి చెందిన సహజ వనరులను కొంత మందికి ఏ రకమైన పోటీ లేకుండా కేటాయించి సంపద అంతా కొందరి చేతుల్లోకి వెళ్లే ఏర్పాట్లు జరగడం, మూడవది, గుత్తాధిపత్యాన్ని కొంత మందికి కల్పించడం. ఈ మూడింటి వెనకాల చాలా అక్రమాలున్నాయని, అవినీతి ఉందనే బలమైన భావన రాష్ట్రంలో ఉంది, ఈ సభలో అన్ని పార్టీల వారు వివిధ సందర్భాల్లో వ్యక్తిగత హోదాల్లో గానీ, అధికార హోదాల్లో గానీ ఎక్కడో ఒక చోట ఈ మాటను బయట పెట్టారు. అలాంటప్పుడు సభలో చర్చ జరగకుండా, సభ దానికి స్పందించకుండా, సభా సంఘం వేయకుండా మేం కూర్చుంటామంటే లాభం లేదు. దీనిలో అధికార దుర్వినియోగం ఉన్న చోట, ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి ఉన్నచోట, అవినీతి ఉందన్నట్లుగా ప్రాథమిక ఆధారాలు ఉన్న చోట, ప్రజా ప్రయోజనాలు దెబ్బతినే చోట కచ్చితంగా ఈ సభ స్పందించాలి. ప్రతిపక్ష పార్టీ ఒక మెట్టు దిగి వచ్చింది. ముందు సభలో చర్చే వద్దు, సభా సంఘం వేయండి అన్నవారు ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, ఎంఐఎం పార్టీ, భారతీయ జనతా పార్టీతోబాటు లోక్‌సత్తా నుంచి నేనూ చెప్పడంతో వారు మన్నించారు. కచ్చితంగా సభలో చర్చ జరగనివ్వండి, ఆ చర్చలో కొన్ని అక్రమాలు జరిగినట్లుగా, ప్రజా ప్రయోజనాలు దెబ్బతినే ప్రాథమిక ఆధారాలు పెద్ద కేసుల్లో ఉన్నట్లయితే అపుడు కచ్చితంగా సభా సంఘాన్ని మేం వేస్తామనే మాట మీ నుంచి రావాలని కోరడం సబబైన కోరిక. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, ప్రతిపక్షం మధ్య ఏదో రకంగా రెండింటి మధ్య ఉన్న ఎడాన్ని తగ్గించాలి. మొట్టమొదట పెద్ద ఎత్తున ఈ సభలో పూర్తి స్థాయిలో చర్చ జరగనివ్వండి. సభలో చర్చ జరగకుండా సభా సంఘం వేయడం సాధ్యం కాదు. రెండోది, అక్రమాలు జరిగాయని, అవినీతి లేదా బంధుప్రీతి ఉందని ప్రాథమిక ఆధారాలు ఉన్న చోట మాత్రమే, ప్రజా ప్రయోజనాలకు మాత్రమే ఆ విధంగా సభా సంఘాన్ని నియమించే ఏర్పాటు చేద్దాం. మూడవది, దీనిలో జాయింట్ కమిటీ అక్కరలేదు, సభా సంఘం చాలు. దీనికి కూడా ప్రధాన ప్రతిపక్షం ఒప్పుకున్నట్లయితే దానికి కూడా ఒప్పుకోండి. అయితే కమిటీ పరిధి ఏమిటి? ప్రభుత్వ పక్షం నుంచి రెండు మాటలు అంటున్నారు. పరిధిని విస్తరించి ప్రపంచంలోని అన్ని అంశాలు తీసుకోస్తే ఎలా అన్నారు. ఆ పరిధిని కేవలం కొన్నింటికి కుదిద్దాం. ఉదాహరణకు ఫార్చ్యూన్ 500 కంపెనీలు కాకుండా మిగతా వాటికి పెద్దఎత్తున కేటాయింపులు కేటాయించినట్లయితే, బంధుప్రీతితో గానీ, అవినీతికి పాల్పడిగానీ, ఆశ్రిత పక్షపాతంతో గానీ పోటీ లేకుండా కేటాయించినట్లయితే, ఆ కేటాయింపులలో అవినీతి ఉన్నట్లుగా ప్రాథమికమైన ఆధారాలు ఉన్నట్లయితే ఆ కేసులను మాత్రమే విచారించే ఏర్పాటు చేద్దాం.

MR. DEPUTY SPEAKER: I think that is still some time away. We don't need to talk it now.

డా.జయప్రకాశ్ నారాయణ్: అధ్యక్షా, దానిలో భూమి కేటాయింపులు గానీ, సహజ వనరులు లాంటి మైనింగ్ ప్రాంతాలను కొన్ని సంస్థలకు లేదా ప్రభుత్వం కొంత మంది వ్యక్తులకు కేటాయించడం గానీ, గుత్తాధిపత్యాన్ని శాశ్వతంగా ఎక్స్‌క్లూజివ్ జోన్స్ పేరుతో ఇవ్వడం గానీ వాటిని మాత్రమే ఈ కమిటీ పరిధిలోకి తీసుకురావాలి. సభా సంఘం వేయడానికి ప్రభుత్వం ఇంకొక అభ్యంతరం చెబుతున్నది. ఆ అభ్యంతరం కూడా పరిశీలించదగ్గదే. ప్రతి అంశంలోకి **fishing expedition** లాగా వెళ్లినట్లయితే ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారు నిరుత్సాహపడతారని చెబుతున్నారు. కానీ పరిమితమైన కేసుల్లో మాత్రమే ఆధారాలు ఉన్న కేసుల్లో మాత్రమే చూడడం, అక్కడ కూడా వారిని దోషులుగా నిలబెట్టడం కోసం కాకుండా ప్రజా ప్రయోజనాలను కాపాడడం కోసం, వారిని హెరాస్ చేసేందుకు కాకుండా వారిని కాపాడడం కోసం ఈ సభా సంఘం ఉండాలి.

ఈ సభా సంఘానికి అధికార పార్టీకి చెందిన సీనియర్ నాయకులే అధ్యక్షులుగా ఉంటారు. మెజారిటీ సభ్యులు కూడా అధికార పార్టీకి చెందిన వారే ఉంటారు. చాలా పరిమితమైన అంశాలు ఆ కమిటీ దృష్టికి వస్తాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: సభా సంఘం అన్నప్పుడు it is the property of the entire House. We are all part of that.

డా.జయప్రకాశ్ నారాయణ్: అధ్యక్షా, కానీ సభా సంఘంలో సంఖ్యా బలం ప్రకారం ప్రభుత్వ ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాలు కాపాడడం కోసం అందరూ ఉంటారు. మెజారిటీ సభ్యులు అధికార పక్షం నుంచి ఉంటారు. ఈ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడడం కోసం, వేధింపులకు గురి చేయడం కాకుండా, దీనిని ఒక అవకాశంగా తీసుకొని ఇబ్బందులకు గురి చేయకుండా ఉండడం కోసం అందరు సభ్యులు కూడా సహకరిస్తారనే విశ్వాసం మాకు ఉంది. అందుచేత, ఆ నమ్మకంతో పెట్టుబడులు పెంచడం కోసం, నిజాయితీగా తప్పులను సవరించే ప్రయత్నం జరిగినట్లయితే సభా సంఘం ద్వారా పెట్టుబడులు పెరుగుతాయి. మీరు ఎక్కడైనా చూడండి. ఇక్కడ అక్రమాలకు తావుండదు, ఆశ్రిత పక్షపాతం ఉండదు, నిజమైన పోటీ, పారదర్శకత ఉంటుంది, స్థిరమైన పెట్టుబడి పెడతే దానికి ప్రయోజనం ఉంటుందనే విశ్వాసం కలిగినపుడు, అస్మదీయులకు కాదు జరిగేదిక్కడ, నిజంగా పోటీకి దిగిన వారికి, నిజంగా పెట్టుబడులు పెట్టేవారికి నిజంగా ఉపాధి కల్పించేవారికి ప్రయోజనం ఉంటుందనే నమ్మకం వ్యాపార సంస్థలకు ఉంటే తప్పకుండా పెట్టుబడులు పెరుగుతాయి గానీ తగ్గవు. కాబట్టి ఆ అనుమానానికి ఆస్కారం లేదు. అందుచేత పూర్తి స్థాయిలో చర్చ ఈ సభలో చేపట్టి, దానిలో ప్రాథమిక ఆధారాలు ఉన్న మేరకు ఆ పరిమిత అంశాల మీద కచ్చితంగా సభా సంఘం వేయడం, అందరి ప్రయోజనాలకు, ప్రజల ప్రయోజనాలకు, రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది. అందుకోసం ప్రభుత్వం ముందుకు రావాలని కోరుకుంటూ, నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఆనం వివేకానందరెడ్డిగారూ,

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు రూరల్): అధ్యక్షా, ధన్యవాదాలు.

( కొందరు తెలుగుదేశం సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: మీకు ప్రభుత్వం నుంచి రెస్పాన్స్ వద్దా?

(అంతరాయం)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, ఇదెంత అన్యాయమో చూడండి సార్. ఇదేనా సార్ సభను నిర్వహించడం అంటే? ఎంత అన్యాయం సార్? వారందరూ మాట్లాడుతుంటే..........

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్రభుత్వం నుంచి మీకు సమాధానం కావాలా, వద్దా?

(అంతరాయం)

(తెలుగుదేశం సభ్యులు శ్రీ కె.రామకృష్ణను ఉద్దేశించి) నన్ను మాట్లాడనివ్వవయ్యా.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: వివేకానందరెడ్డిగారూ, మీరు సబ్జెక్ పైన మాట్లాడండి.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి: అధ్యక్షా, నేను మాట్లాడతాను, వారు ఇబ్బంది కలిగించినా నేను మాట్లాడతాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ప్రభుత్వం నుంచి స్పందన రావాలి కదండీ. వారు మాట్లాడాలి కదా!

(వేయాలి, వేయాలి, జెఎలెసి వేయాలి అని తెలుగుదేశం సభ్యులు పోడియాన్ని చుట్టుముట్టి నినాదాలు చేయసాగారు)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి : అధ్యక్షా, ఈ సభ సజావుగా జరగాలని, ఈ సభలో న్యాయం జరగాలని ప్రతి విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో తీసుకొని, ప్రతి విషయంలోనూ మంచి చెడ్డలు ఆలోచించి పని చేసేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంది. అటువంటి అవకాశమే ఇవ్వకుండా........

(అంతరాయం)

ఈ ప్రధాన ప్రతిపక్షం గతంలో అధికారంలో ఉన్నప్పుడు బడా వ్యాపార సంస్థలకు, రియల్ ఎస్టేట్‌లకు "ఆల్ ఫ్రీ" అన్న పార్టీ అది. ఆల్ ఫ్రీ అనే సంస్కృతిని తీసుకొచ్చిన పార్టీ అది.

(అంతరాయం)

హైటెక్ సిటీ పక్కన, మై హోమ్ సిటీకి స్థలం కేటాయించి లాలూచీ ఎవరు పడ్డారో అందరికీ తెలుసు. అదే విధంగా హైటెక్ సిటీలో వ్యాపారం కోసం దగుల్బాజీతనంతో జయభేరి వారికి కేటాయించిన భూములు ఎవరి సొత్తో చెప్పాల్సిన అవసరముంది.

(అంతరాయం)

ఈ విధమైన విధానాన్ని తీసుకొచ్చినవారు ఈ రోజు ఎన్నెన్నో మాటలు మాట్లాడుతున్నారు.

(వేయాలి, వేయాలి, జెఎల్‌సి వేయాలి అని తెలుగుదేశం సభ్యులు పోడియాన్ని చుట్టుముట్టి నినాదాలు చేయసాగారు)

ఈ ప్రభుత్వానికి చాలా ప్రయారిటీలు ఉన్నాయి. ఈ ప్రయారిటీలలో వ్యవసాయం మొట్టమొదటి ప్రయారిటీ. అదే విధంగా వ్యవసాయంతోబాటు వ్యవసాయానికి కావలసిన ఉచిత విద్యుత్ మా రెండో ప్రయారిటీ. సెజ్‌లకు భూమి కేటాయించారంటే...........

(అంతరాయం)

ఏమిటి సార్ ఇది? మా గొంతులు పోతున్నాయి సార్. న్యాయాన్ని, నిజాన్ని గొంతు నొక్కే పరిస్థితి ఏర్పడింది. మా జలయజ్ఞం కార్యక్రమంలో ఈ రోజు కొన్ని వేల ఎకరాలు సాగులోకి వచ్చాయి. అటువంటి ప్రయారిటీస్ మాకున్నాయి. మా మూడవ ప్రయారిటీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్. సెజ్‌లు ఏర్పాటు చేసి భూమి కేటాయించాం కాబట్టే ఈ రోజు వ్యాపార సంస్థలు ఆ సెజ్‌లకు వస్తున్నాయి.

ము.1.10

(పోడియం వద్దనున్న తెలుగు దేశం పార్టీ సభ్యులు "జెఎల్‌సీ వెయ్యాలి" అని నినాదాలు చేయసాగారు)

ఒక ఫ్యాక్టరీ పెట్టిన తరువాత ఆ ల్యాండును విస్తీర్ణం చేయాలంటే ఆ ధరలు ఆకాశాన్నంటుతున్న పరిస్థితుల్లోనే ఈ సెజ్‌లు ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడైనా పొరపాటు జరిగితే ఆ పొరపాటు సరి చేసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాం. అంతే కానీ ఈ రోజు వాళ్లు చేసినటువంటి ★★ • పనులకు, వాళ్లు చేసినటువంటి దగుల్బాజీ పనులకు, వాళ్లు చేసినటువంటి లాలూచీ పనులకు ఈ రోజు ఇక్కడ అవకాశమే లేదు.

(పోడియం వద్ద నినాదాల కొనసాగింపు)

ఏమిటి సార్ ఇది? ఏం మాట్లాడతామయ్యా, నా మాటలు నాకే వినపడటం లేదయ్యా(టిడిపి సభ్యులనుద్దేశించి). సార్ బయటకు నెట్టండి సార్ వాళ్లందర్నీ. అధ్యక్షా, వాళ్లందర్నీ బయటకు నెట్టండి.

(నినాదాల కొనసాగింపు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : పోడియం దగ్గర మీరు ఈ విధంగా ప్రవర్తిస్తే అది సబబేనా చెప్పండి? You cannot do this. పోడియం దగ్గర మీరిట్లా...... అందర్నీ మాట్లాడనీయండి. కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన మాట్లాడుతున్నారు. ఆయన మాట్లాడిన తరువాత ప్రభుత్వం నుంచి స్పందన వస్తుంది. ఆ దశలోనే మనం ముందుకు వెళుతున్నాం. మీ అందరి అభిప్రాయాలు చెప్పారు. ప్రభుత్వం తరఫు నుంచి కూడా జవాబు చెబుతారు.

• Expunged as ordered by the Chair

(నినాదాలు కొనసాగింపు)

శ్రీ ఆనం వివేకానందరెడ్డి ః అధ్యక్షా, వాళ్లు అడిగినట్లు జాయింట్ లెజిస్లేటివ్ కమిటీ వేయడం జరిగితే, వచ్చే ఇండస్ట్రీలన్నీ వెనక్కు పోయే అవకాశం ఉంది. గుజరాత్‌లో గానీ తమిళనాడులో గానీ అన్ని ఇండస్ట్రీలు వస్తున్నాయంటే దానికి కారణం అక్కడ ఇలాంటి ప్రతిపక్షం లేదు సార్. అక్కడ ఇలాంటి దగుల్బాజీ ప్రతిపక్షం లేదు. దగాకోరు ప్రతిపక్షం లేదు. డాఫర్లుండేటు వంటి ప్రతిపక్షం లేదు. ఆ విషయాన్ని మీరు మనస్సులో పెట్టుకోవలసిన అవసరం ఉంది. మమ్మల్ని ★★ అంటారా? (టిడిపి సభ్యులనుద్దేశించి) మమ్మల్నంటారా మీరు ★★ ఎందుకంటారయ్యా మీరు ★★? అందుకే చెబుతున్నా ★★ అందుకే మీరు ★★ .

(పోడియం వద్దనున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు "జెఎల్‌సీ" వెయ్యాలి అనే నినాదాలు కొనసాగిస్తున్నారు)

డా.(శ్రీమతి) జె.గీతారెడ్డి ః అధ్యక్షా, వాళ్లు వినాలి కదా!

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః వినండి ఒక్క నిమిషం. ప్రభుత్వం ఏమి చెబుతుందో వినాలి కదా!

డా.(శ్రీమతి)జె.గీతారెడ్డి ః సార్, వాళ్లు వినడం లేదు. సార్ నేను ఒక డాక్టర్ని. As a doctor I am saying. ఏదైనా ఒక రోగానికి మనం సర్జరీ చేయాలా, మందులివ్వాలా అనే విషయంలో ముందుగా సింప్టమ్స్ చూస్తాం. రోగ లక్షణాలు చూసిన తరువాత అవసరమైన టెస్టులన్నీ చేయాలి. పేషెంట్ హాస్పిటల్‌కు రాగానే పేషెంట్ చెప్పాడు కదా అని వెంటనే సర్జరీ చేయం. సర్జరీ చేసే ముందు టెస్టులన్నీ చేసిన తరువాత సర్జరీ చేస్తాము సార్. కాబట్టి మమ్మల్ని అలాగే చేయనివ్వండి. ముందుగా చర్చించిన తరువాత అప్పుడు ఏమి చేయాలో ఆలోచిస్తాం అని చెబుతున్నాం. అంతే గానీ ఒకేసారి కండిషనల్‌గా చర్చ అంటే కుదరదు. చర్చ పెడదాం. చర్చలో మీరు ఏమేమి ఎలిగేషన్స్ చేస్తారో క్లారిఫై చేసే అవకాశం మాకు ఇవ్వాలి.

(నినాదాల కొనసాగింపు)

جناب اکبرالدین اویسی (Sri Akbaruddin Owaisi): صاحب! جے۔ایل۔سی۔ constitute کررہے ہیں یا نہیں؟ وہ بولئے۔

డా.(శ్రీమతి)జె.గీతారెడ్డి ః సార్, వాళ్ల ఏడు సంవత్సరాల టైములో 15 వేల కోట్ల పెట్టుబడులు వస్తే, మా ఏడు సంవత్సరాల్లో 50 వేల కోట్ల ఇన్వెస్ట్‌మెంటుతో ఇండస్ట్రీలు వచ్చాయి. అది చిన్న విషయం కాదు. సార్ వాళ్ల టైములో ఎన్ని భూములు నామినేషన్ బేసిస్‌లో ఇచ్చారు? L & T కి నామినేషన్, అసాండార్స్‌కి నామినేషన్ ఒక్క పైసా తీసుకోలేదు. రహేజాకి నామినేషన్, అన్నీ నామినేషన్ బేసిస్‌లో ఇచ్చారు. మేమైతే ఒక ఎకరాకు రూ.20 లక్షలు తీసుకున్నాం. We have generated revenue.

(పోడియం వద్ద నినాదాల కొనసాగింపు)

MR.DEPUTY SPEAKER: We cannot run the House like this. It is very unfortunate. I am appealing to all the Members. I am appealing to whips of the parties to please call back your Members. సభా గౌరవాన్ని మీరు కాపాడండి. ఈ విధంగా రోజూ సభను స్థంభింప చేస్తే ఎట్లా? (జెఎల్‌సీ వెయ్యాలి అనే నినాదాల కొనసాగింపు) దయచేసి మీ సీట్లలో వెళ్లి కూర్చోండి. I am

appealing to all of you to please go back to your seats. ప్రభుత్వం నుంచి వస్తున్న సమాధానం ముందు మీరు వినండి.

(నినాదాల మధ్య)

డా.(శ్రీమతి)జె.గీతారెడ్డి : అధ్యక్షా, ఐటీ రంగంలో 1996 నుంచి 2004 సంవత్సరం వరకూ 85 వేల జాబ్స్ వస్తే 2005 నుంచి 2010 వరకూ ఒక లక్షా 80 వేల జాబ్స్ వచ్చాయి.

(నినాదాలు కొనసాగింపు)

MR.DEPUTY SPEAKER: It is very unfortunate. The House cannot run like this.

(INTERRUPTIONS CONTINUED)

The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(The House then adjourned at 1.15 p.m. to meet again at 9.00 a.m. on Thursday, the 24th March, 2011.)